# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


సీఐఐ సదస్సుతో..
పారిశ్రామిక యవనికపై
చంద్రబాబు - లోకేష్
ప్రకంపనలు

9




# మన విధానం.. నేషన్ ఫస్ట్

- ఛాయ్‌వాలా దేశ ప్రధాని అయ్యారంటే రాజ్యాంగమే కారణం
- దేశాభివృద్ధికి జస్టిస్ గవాయ్ వంటి వారి గైడెన్స్ అవసరం
- 75 ఏళ్ల రాజ్యాంగంపై సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు
- సదస్సుకు హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్
- ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు

2

## ఎక్స్‌లెన్స్ అంటేనే రామోజీ!

- ఈనాడు.. ఒక యూనివర్సిటీ



- ❑ పత్రికే ప్రతిపక్షంగా ప్రజావాణిని వినిపించారు
- ❑ 40 ఏళ్ల పరిచయంలో ఏనాడూ చిన్న ఫేవర్ అడగలేదు
- ❑ తెలుగుభాషకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- ❑ రామోజీ స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తా
- ❑ రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానంలో సీఎం చంద్రబాబు

### సమాజంపై రామోజీ చెరగని ముద్ర: సీఎం

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు జయంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "నిష్పక్షపాత జర్నలిజానికి ఆయన నూతన ప్రమాణాలు ఏర్పరిచారు. 'ఈనాడు' సంస్థల ద్వారా సమాజంపై అపూర్వమైన ప్రభావం చూపిన మహనీయుడు. వ్యాపారాల్లోనూ ప్రజాహితం, విలువలు, నైతికతను చూపిన అరుదైన దూరదృష్టి కలిగిన వ్యక్తి. రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గాన్ని శాశ్వత స్ఫూర్తిగా మలచుకుందాం" అని పేర్కొన్నారు.

### నిత్య స్ఫూర్తి రామోజీరావు

- మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): తెలుగు వెలుగు రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన సేవలు స్మరించుకుంటూ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో ఈనాడు గ్రూపు సంస్థలను అగ్రస్థానంలో నిలిపిన విలువల శిఖరం రామోజీరావు అని కొనియాడారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తెలుగు సమాజానికి ఎనలేని సేవలు అందించిన మార్గదర్శి రామోజీరావు మనకు నిత్య స్ఫూర్తిగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని అంబేద్కర్ స్థిరపత్రంగా చూడలేదు!



- ◆ అంశం ప్రాధాన్యతను బట్టి సవరణలకు అవకాశమిచ్చారు
- ◆ రాజ్యాంగంపై అంబేద్కర్ ప్రసంగం న్యాయవాదులకు కంఠోపాఠం కావాలి
- ◆ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్

2

## మాస్టారూ.. మీరు సూపర్

- ఆటపాటలతో పిల్లలకు విద్యాబుద్ధులు
- ప్రభుత్వ టీచర్‌కు మంత్రి లోకేష్ ప్రశంసలు

5

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

5

- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- హిందూపురంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం

- భోగాపురంతో కలిపే మాస్టర్ ప్లాన్ రోడ్లు 6 నెలల్లో పూర్తి
- వీఎంఆర్డీఏ సమీక్షలో మంత్రి నారాయణ

7

## కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

- వారు కాలర్ ఎగరేసేలా కమిటీల నిర్మాణం
- కూటమిని మరో 15 ఏళ్లు గెలిపించుకుందాం
- సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- పట్టణ, రూరల్ కమిటీల ప్రమాణానికి హాజరు

6

## సీఎం చంద్రబాబు వల్లే విశాఖ ఉక్కుకు ఊపిరి

- కేంద్రాన్ని ఒప్పించి నిధులు తెచ్చారు
- రాష్ట్రం నుంచీ ఆర్థిక సాయం చేశారు
- బాధ్యతగా ఉండాలని చెప్పటంలో తప్పేముంది
- సీఎం వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం తగదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

5




## రాష్ట్ర దిశను మార్చిన సీఐఐ సదస్సు

- ప్రతి జిల్లాకు పరిశ్రమలు, ఉద్యోగాలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

8

## వాస్తవాలను సమాధి చేసేందుకే సతీష్ హత్య

- కుట్రలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్
- యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్

7



# మన విధానం.. నేషన్ ఫస్ట్

- ఛాయ్‌వాలా దేశ ప్రధాని అయ్యారంటే రాజ్యాంగమే కారణం
- దేశాభివృద్ధికి జస్టిస్ గవాయ్‌వంటి వారి గైడెన్స్ అవసరం
- 75 ఏళ్ల రాజ్యాంగంపై సదస్సులో సీఎం చంద్రబాబు
- సదస్సుకు హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్
- ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు

అమరావతి (చైతన్య రథం): భారతదేశ ప్రతి పౌరుడి ఆలోచనా విధానం 'నేషన్ ఫస్ట్'కు అనుగుణంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సదస్సులో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్‌తోపాటు సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఛాయ్‌వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్రమోదీ దేశ ప్రధానిగా ఉన్నారంటే... అందుకు భారత రాజ్యాంగం గొప్పతనమే కారణమన్నారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానిగా నరేంద్రమోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని వివరించారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే**

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతున్నారు. ఆ ముసుగులో వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. 'వన్ పర్సన్.. వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు ఉండవు. ఓటు హక్కు విషయంలో పేద ధనిక, లింగ బేధాలులేని దేశంగా భారత్ మాత్రమే'నని చంద్రబాబు స్పష్టం చేశారు. ఓటు విషయంలో ఇంకా పేద ధనిక తారతమ్యాలు ఉన్నాయని... ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సీఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే... ఈ తారతమ్యాలు మాయమవుతాయని అభిప్రాయపడ్డారు. 'అందుకే మేము హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నాం. దీనికి అందరినుంచి సహకారాన్ని కోరుతున్నాం' అని సీఎం పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని... ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబసభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని స్పష్టం చేశారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరేవారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని... ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**గవాయ్‌లాంటి వ్యక్తులు గైడ్ చేస్తూనే ఉండాలి**

జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలోఉన్నా... సింపుల్‌గా ఉంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. సమానత్వానికి సీజేఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... మంచి మనసున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అన్నారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు. గవాయ్‌లాంటి వారు దేశాభివృద్ధికి నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని ఆకాంక్షించారు. 'అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది. సీజేఐ బీఆర్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతినుంచే వచ్చారు' అని సీఎం చంద్రబాబు అంటూ.. "నేను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్‌ఠాకూర్.. మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు**

ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని.. పరిస్థితులు కూడా మారుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. చాలా దేశాలు యువతలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని.. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదన్నారు. మన దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని.. భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని స్పష్టం చేశారు. 2047నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలనే విధాన నిర్ణయం తీసుకున్నామని... హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రాజ్యాంగాన్ని అంబేద్కర్ స్థిరపత్రంగా చూడలేదు!

- అంశం ప్రాధాన్యతను బట్టి సవరణలకు అవకాశమిచ్చారు
- రాజ్యాంగంపై అంబేద్కర్ ప్రసంగం న్యాయవాదులకు కంఠోపాఠం కావాలి
- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్



అమరావతి (చైతన్య రథం): ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమానికి సీజేఐ గవాయ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. "సాంఘిక ఆర్థిక న్యాయ సాధనకు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపర్చారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన ప్రసంగం.. ప్రతి న్యాయవాదికీ కంఠోపాఠం కావాలి. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి సవరణ విధానాలను పొందుపరిచారు" అని గవాయ్ గుర్తు చేశారు. "కొన్ని అంశాలలో సవరణ సులభం.. కొన్ని అంశాల్లో సవరణలు కఠినం. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నాం. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కేశవానంద భారతి కేసులో రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. 1975 వరకు ఆదేశిక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతోపాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కింది" అని అన్నారు.

1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన రాజ్యాంగం ప్రకారం తమిళనాడు తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిందన్నారు. ఆ రిజర్వేషన్ ఆర్టికల్ 14కు విరుద్ధమంటూ మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైందని గుర్తు చేశారు. చంపాకంన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్‌మధ్య జరిగిన వివాదంలో ఎస్సీ రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు సైతం తప్పు పట్టిందన్నారు. దీనిపై స్పందిస్తూ అప్పటి దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1951లో తొలి రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆర్టికల్ 15కు సవరణ చేస్తూ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. అలాగే, 1946నుండి 1950మధ్య కాలంలో పలు రాష్ట్రాలు వ్యవసాయ సంస్కరణకు సంబంధించి పలు చట్టాలను రూపొందించడం జరిగిందని, వాటినన్నింటినీ కోర్టుల్లో సవాల్ చేస్తే కొన్నింటిని వ్యతిరేకిస్తూ మరికొన్నింటిని సమర్థిస్తూ తీర్పులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టికల్ 31ఎ మరియు 31బిలకు సవరణకు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య ఎటువంటి వివాదాలు ఏర్పడినా, ప్రాథమిక హక్కులకే ప్రాధాన్యత నివ్వాల్సి ఉంటుందనే విషయాన్ని స్పష్టం చేయడం జరిగిందన్నారు. "ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. కొన్నేళ్లుగా మహిళలు న్యాయవిద్యలో బాగా రాణిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపట్ల ప్రజలకు అవగాహన ఉండాలి" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. తమ స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి అని, సీజేఐగా చివరి కార్యక్రమం అమరావతిలో జరగడం విశేషమని గవాయ్ వ్యాఖ్యానించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ బ్రిటీష్ ముష్కరుల నుంచి దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు 1946 డిశంబరు 30న నిర్వహించిన భారత రాజ్యాంగ సభలో చేసిన తీర్మానం నాంది పలికిందన్నారు. ప్రాదేశిక ఐక్యత, సమగ్రతతోనే సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా ఏర్పడుతుందని.. తద్వారా దేశంలోని పౌరులందరికీ సామాజిక, ఆర్థిక సమానత్వం, న్యాయం, రక్షణ లభిస్తుందనే విషయంపై దేశప్రజల్లో అవగాహ ఏర్పడిందన్నారు. ఈ తీర్మానం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, మైనారిటీ, నిరుపేదలకు రక్షణ కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమైందన్నారు. ఇదే స్ఫూర్తితో 1949 నవంబరు 26న అడాప్ట్ చేసుకున్న రాజ్యాంగ పీఠికలో ప్రస్ఫుటమైందన్నారు. ప్రాథమిక హక్కుల, ఆదేశిక సూత్రాలు, పలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ 395 ఆర్టికల్స్, 22 భాగాలు, ఎనిమిది షెడ్యూళ్లతో రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు ప్రజాస్వామ్య దేశాలల్లోనే అత్యుత్తమైన రాజ్యాంగంగా ఖ్యాతి సంపాదించుకుందని అన్నారు. దేశ పరిస్థితులు, ప్రజల ఆశలు ఆశయాలకు అనుగుణంగా 1951తో ప్రారంభమైన తొలి రాజ్యాంగ సవరణతో ఇప్పటివరకూ 106 రాజ్యాంగ సవరణలు చేపట్టారన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య సమతుల్యత, సమాజంలోని ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణకు అవకాశం ఉండటంవల్ల భారత రాజ్యాంగం విజయవంతంగా మనుగడ సాగించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పొలిటిక్, డెమొక్రటిక్ సంస్థల కాంబినేషన్, ఇండిపెండెంట్ జ్యుడీషియరీ, ఫ్రీ ప్రెస్, ఫ్రీ మీడియా తరతర అంశాలవల్ల కూడా భారత రాజ్యాంగం విజయవంతంగా మనుగడ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే విధంగా దేశ ప్రజలంతా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఠాకూర్ పిలుపునిచ్చారు. సెమినార్‌లో స్వాగతోపన్యాసాన్ని ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ కె చిదంబరం చేయగా, ఏజీ దమ్మలపాటి శ్రీనివాస్ ప్రసంగించారు. పలువురు న్యాయాధికార్లు, జిల్లా కోర్టుల న్యాయమూర్తులు, పెద్దఎత్తున న్యాయవాదులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎక్సలెన్స్ అంటేనే రామోజీ!

- ఈనాడు.. ఒక యూనివర్సిటీ
- పత్రికే ప్రతిపక్షంగా ప్రజావాణిని వినిపించారు
- 40 ఏళ్ల పరిచయంలో ఏనాడూ చిన్న ఫేవర్ అడగలేదు
- తెలుగుభాషకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- రామోజీ స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తా
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానంలో సీఎం చంద్రబాబు




హైదరాబాద్ (చైతన్య రథం): తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి రామోజీరావు స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తానని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. రామోజీ మన మధ్య లేకున్నా.. ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయన్నారు. రామోజీ జయంతి సందర్భంగా అక్షరయోధుడికి ఘన నివాళి అర్పిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తోన్న కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎక్సలెన్స్‌కి ప్రతిరూపం రామోజీరావు. సాధారణమైన వ్యక్తి అసాధారణ శక్తిగా ఎదిగారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన దేన్నయినా వదులుకున్నారు. రామోజీతో నాది 40 ఏళ్ల అనుబంధం. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన జీవితంలో ఏ వ్యక్తినీ చిన్న ఫేవర్ అడగిన సందర్భం లేదు. జనహితం కోసం ఏ పార్టీ నాయకులతోనైనా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. నిఖార్సయిన జర్నలిజంతో తెలుగుభాషకు ఆయన చేసిన చేవలు చిరస్మరణీయం. ఎక్కడ అవినీతి, అన్యాయం జరిగినా తన కలంతో ప్రజలపక్షాన బలంగా పోరాడారు. ప్రతిపక్షాలు లేనప్పుడు ప్రజల తరపున పనిచేసిన ఏకైక వ్యక్తి రామోజీరావు. ప్రతిపక్షం బలహీనంగావుంటే తానే అపోజిషన్‌గా పనిచేస్తానని చెబుతుండేవారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.





### ఉన్నత విలువలకు నిదర్శనం ఈనాడు

"ఐదు దశాబ్దాలుగా విశేష ప్రజాదరణతో ఈనాడు నడుస్తోందంటే సాధారణ విషయం కాదు. ఈనాడును ఉన్నతమైన విలువలతో రామోజీరావు స్థాపించారు. సాధారణ వ్యక్తులకు మెరుగైన శిక్షణనిచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారు. మిగిలిన పత్రికల్లో పనిచేసే సిబ్బందికీ.. ఈనాడులో చేసేవారికి తేడా ఉంటుంది. రామోజీలాంటి వారు పదిమందివుంటే సమాజాన్ని మార్చడం సాధ్యమే. ఎంత ఒత్తిడి వచ్చినా విలువల విషయంలో రాజీ పడలేదు. ప్రజాహితం కోసం ప్రభుత్వాలతో పోరాడి మనుగడ సాధించారు. ఆయన నెలకొల్పిన జర్నలిజం స్కూల్లో చదువుకున్న వారు దేశవ్యాప్తంగా అనేక పత్రికల్లో రాణించారు. 50 ఏళ్ల తర్వాత ఏంచేయాలో ఆయన ఇవాళే ఆలోచిస్తారు. ఆయన దూరదృష్టికి నిదర్శనం రామోజీ ఫిల్మ్ సిటీ. 2 వేల ఎకరాల్లో ఫిల్మ్ సిటీని అత్యద్భుతంగా నిర్మించడం గొప్ప విషయం" అని సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు.

### తెలుగుభాషకు రామోజీవి ఎనలేని సేవలు

"తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు ఎంతో సేవ చేశారు. కొత్త ఇంగ్లీషు పదాలకు ప్రత్యామ్నాయంగా ఆయన ఎన్నో తెలుగు పదాలను సృష్టించారు. రామోజీ స్ఫూర్తితో తెలుగు భాషను పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తాను. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, సేవారంగం, కళలు, సంస్కృతి, యువ ఐకాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మహిళా సాధికారతలో సేవలందించిన విశిష్ట వ్యక్తులకు రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. ఈ రామోజీ అవార్డు భవిష్యత్తులో జ్ఞానపీఠ్, పులిట్జర్ స్థాయికి చేరుకుంటుంది" అని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.








భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్. వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, పలువురు ప్రముఖులు.























# సీఎం చంద్రబాబు వల్లే విశాఖ ఉక్కుకు ఊపిరి

- కేంద్రాన్ని ఒప్పించి నిధులు తెచ్చారు
- రాష్ట్రం నుంచీ ఆర్థిక సాయం చేశారు
- బాధ్యతగా ఉండాలని చెప్పటంలో తప్పేముంది
- సీఎం వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం తగదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయటం తగదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హితవు పలికారు. నష్టాల్లో స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవం కోసం కేంద్రం నుండి రాష్ట్రం సుమారు రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకుంది. దానిపట్ల బాధ్యతగా ఉండాల్సింది మాని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారు. బాధ్యతగా తీసుకొచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్న విషయాన్ని పక్కన పెట్టి కార్మికులను, ప్లాంట్‌ను ఏదో అన్నారని మాట్లాడడం మంచిది కాదు. కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి రూ.14 వేల కోట్లు మంజూరు చేయించి, రూ.11 వేల కోట్లు తీసుకువచ్చాం. రాష్ట్రం నుంచి కూడా సుమారు రూ.2,600 కోట్లు ఆర్థిక సాయం అందించాం. 30 శాతం సామర్థ్యంతో నడుస్తున్న ప్లాంట్‌ని 80 శాతానికి చేరుకునేలా చేశాం. పబ్లిక్ సెక్టార్ లో ఉన్న ఏ ప్లాంట్ అయినా లాభాల్లో నడవాలంటే మేనేజ్‌మెంట్, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలి.

వైసీపీ నాయకులతో కలిసి కొందరు సీఎం వ్యాఖ్యల్ని వక్రీకరించి మాట్లాడుతూ లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు కృషితోనే ఈ ప్లాంట్ లాభాలబాటలో నడుస్తోందనే విషయాన్ని కార్మికులు, ప్రజానీకం, స్టీల్ ప్లాంట్ లోని వారందరు అర్థం చేసుకోవాలి. 2000వ సంవత్సరంలో కూడా వాజ్‌పేయి నేతృత్వంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 1350 కోట్లు తీసుకొచ్చి ప్లాంట్‌ను చంద్రబాబు నిలబెట్టారు. ఇప్పుడు రూ. 14 వేల కోట్లు తెచ్చి స్టీల్ ప్లాంట్‌ను నడిపిస్తున్నారు. ఇన్ని చేసిన చంద్రబాబునాయుడు గురించి చెడుగా మాట్లాడడం మంచిదికాదు. నేడు స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే ఎన్డీయే కూటమి వల్లనే అనే విషయం అందరూ తెలుసుకోవాలి. అధికారులపై బురద జల్లడం మంచిపద్ధతి కాదు. కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో ప్రతిపక్షానికి కూడా ఆ బాధ్యత ఉండాలి. లేనిపోని అపోహలు సృష్టించడం మంచిదికాదు. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. అందులో భాగంగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 11,400 కోట్లు తీసుకొచ్చాం. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత ఉంది కాబట్టే ప్రభుత్వం నుంచి నీరు, విద్యుత్, పన్నులు ఇతరత్రా రూపంలో సుమారు 2,600 కోట్ల మేర ఉపశమనం కల్పించింది. దేశంలో ఏ పబ్లిక్ సెక్టార్ సంస్థకు కూడా రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు.

ఏపీలో కార్మికులను, నిర్వాసితులను దృష్టిలో ఉంచుకుని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని ప్లాంట్ కోసం అహర్నిశలు కష్టపడి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చాం. ప్రజా ధనాన్ని వెచ్చిస్తున్నాం కాబట్టి అందరూ బాధ్యతగా ఉండాలంటే.. వక్రీకరించడం సబబు కాదు. కార్మికులను భయాందోళనకు గురిచేయొద్దు. ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు. ఈ ప్రయత్నాలు మానుకోవాలి. ఎంత వక్రీకరించి మాట్లాడినా విజ్ఞులైన ప్రజలు అర్థం చేసుకోగలరు. ఎన్డీయే కూటమిపై ప్రజలకు అపార నమ్మకం ఉంది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులే కాకుండా ప్రతిపక్షం కూడా బాధ్యతగా ఉండాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సమష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం అందరిపైనా ఉందని పల్లా స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- హిందూపురంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ




హిందూపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు తీస్తోందని హిందూపురం ఎమ్మెల్యే, అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనను మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. హిందూపురం ప్రాంతంలో కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీయువకులను ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఏపీ మంత్రులంతా హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెట్టారని పేర్కొన్నారు. కాగా, హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండోరోజు ఆదివారం కూడా పర్యటించారు. హిందూపురం మండలం మలుగూరులో రూ.26.5 లక్షల వ్యయంతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించారు. అలాగే, వాల్మీకి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు బాలకృష్ణకి ఘనంగా స్వాగతం పలికి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బాలకృష్ణ వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అలాగే, హిందూపురం మున్సిపాలిటీలో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబంధించి బాలాజీ సర్కిల్‌లో పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం కనకదాసు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముద్దిరెడ్డిపల్లిలో చౌడేశ్వరి కల్యాణ మండపంలో హ్యాండ్ లూమ్స్, టెక్స్‌టైల్స్ వారి ఆధ్వర్యంలో సబ్సిడీ కింద మంజూరైన చేనేత పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మాస్టారూ.. మీరు సూపర్

- ఆటపాటలతో పిల్లలకు విద్యాబుద్ధులు
- ప్రభుత్వ టీచర్‌కు మంత్రి లోకేష్ ప్రశంసలు





అమరావతి (చైతన్యరథం): పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి ఆ మాస్టారు ఎంచుకున్న విధానం విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. పిల్లలతో ఆడుతూ పాడుతూ, పునాది అభ్యసనాల (బేసిక్ ఫౌండేషన్) ద్వారా విద్యా వికాసానికి పాటుపడుతున్న ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ ఓ పోస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగిల్ టీచర్ కొరుపోలు గంగాధర్ మాస్టారికి అభినందనలు. పురాతన వస్తువులు సేకరించి,'GR.Antiques' పేరుతో బడిలో ప్రదర్శించి.. వాటి చరిత్రను, ఉపయోగాన్ని పిల్లలకు వివరించిన తీరు బాగుంది మాస్టారు. వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసనాలను లక్షలాది ఫాలోవర్లు ఉన్న మీ GR.Antiques సోషల్ మీడియా అక్కౌంట్ల ద్వారా ప్రచారం చేస్తున్నారని తెలిసి చాలా సంతోషించాను. మీ కృషి మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుంది మాస్టారు.. అంటూ మంత్రి లోకేష్ ప్రశంసించారు.

# పాలకుడిగా కాదు.. సేవకుడిలా ఉంటా



- శెట్టి బలిజలకు అండగా ఉంటా
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- రూ.కోటి రూపాయల భారీ విరాళం

అమలాపురం (చైతన్యరథం): జీవించి ఉన్నంతవరకు జాతిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా ముందు ఉంటానని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా నిచ్చారు. ఆదివారం అమలాపురం సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రా ల 4వ శెట్టిబలిజ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న శెట్టిబలిజలను ఒకే వేదికగా తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామా జికంగా, రాజకీయ చైతన్యం కలిగి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులు కొండంత అండగా నిలబడి ఓదార్పునిచ్చారు..మీ అండ, బలం చూసి దిగివచ్చిన గత ప్రభు త్వం కేసులు ఎత్తివేసింది. తన పక్షాన నిలబడిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీవితం ప్రజాసేవకే అంకితమని తెలి పారు. గత ప్రభుత్వ అక్రమ కేసుల నుంచే ఈ ఆత్మీయ కలయిక, శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపన జరిగిందని చెప్పారు. దీనికి వ్యక్తిగతంగా కోటి రూపాయలు నిధులు విరాళం ప్రకటించారు. వారం రోజుల్లో ఈ నిధులను ఎస్ఐఎఫ్ అకౌంట్‌లో జమ చేస్తానని వెల్లడించారు. ఎకరాలు పోయినా నికరంగానే ఉంటాను.. ఆస్తులు అమ్మి అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. మళ్లీ జన్మ ఉంటే శెట్టిబలిజగానే పుడతాను.. జాతి గౌరవం నిలబె ట్టిన దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు. తప్పు చేస్తే తనను కూడా ప్రశ్నించవచ్చన్నారు. తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన టీడీపీ.. లోకేష్ టీమ్‌లోనే కొనసాగుతానని ప్రకటించారు. అందరి ఆశీర్వాదంతో క్యాబినెట్‌లో స్థానం దక్కిం ది.. బీసీల సామాజిక భద్రత కోసం బీసీల రక్షణ చట్టానికి రూప కల్పన జరుగుతుందని తెలిపారు. దేశంలో శెట్టిబలిజలు ఎక్కడ ఉన్నా బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. జాతిలో చదువుకోలేని పేదవారికి ఎస్ఐఎఫ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే తమ సహాయ, సహకారాలు ఉంటాయని ప్రకటించారు. తొలుత శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో శెట్టిబలిజ సంఘ నాయకులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు పెచ్చెట్టి చంద్రమౌళి, సివిల్ సప్లై డైరెక్టర్ కడలి ఈశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, మట్టపర్తి నాగేంద్ర, చొల్లగి వెంకటరమణ పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధికారం

- తెలుగు జాతీ గుండెచప్పుడు తారకరాముడు
- మండల, పంచాయతీ కేంద్రాల్లోనూ విగ్రహాలు
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- ఎమ్మెల్యే బాలయ్య చేతులమీదుగా విగ్రహావిష్కరణ



సోమందేపల్లి (చైతన్యరథం): ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధి కారం వచ్చిందని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో హిందూపురం ఎమ్మె ల్యే నందమూరి బాలకృష్ణ చేతులమీదుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించారు. అంతకుముందు సోమందేపల్లెలోని కొత్తపల్లి క్రాస్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్దఎత్తున నాయకులు కార్యక ర్తలతో ర్యాలీగా వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధి కారం ఏర్పడిందని ఎన్టీఆర్ పేరే ఒక ప్రపంచం.. ఆ పేరే ఒక చరిత్ర అన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చిరస్థా యిలో ఉంటారని, తెలుగోడి ఆత్మగౌరవాన్ని నినాదంతో ఆనాటి ఢిల్లీ పెద్దలను గడగడలాడించారని గుర్తుచేశారు. నియోజకవర్గం లో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుంది. బడుగుల బాంధవుడైన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు రావడం తన జన్మ ధన్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. విగ్రహాలను నియోజకవర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ట్లు వెల్లడించారు. తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య సినిమా రాజకీయ రంగంలో సింహంలా గర్జిస్తున్నారని, సమాజ సేవలోను బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. బసవతారకం ట్రస్ట్ చైర్మన్‌గా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఆపద్బాంధవుడుగా నిలిచారన్నా రు. బాలయ్య చేతులమీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం నా జన్మ ధన్యమైందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, కూటమి నాయకులు కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

- వారు కాలర్ ఎగరేసేలా కమిటీల నిర్మాణం
- కూటమిని మరో 15 ఏళ్లు గెలిపించుకుందాం
- సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- పట్టణ, రూరల్ కమిటీల ప్రమాణానికి హాజరు



మచిలీపట్నం(చైతన్యరథం): దేశంలో కార్యకర్తల బలంతో నడి చే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం పట్టణ, రూరల్ అధ్యక్షులు, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారో త్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బస్టాండ్ ఎదురు ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావుతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, రూరల్ మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గ్రామస్థా యిలో ఉన్న కమిటీలు 43 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీని కాపాడుకుంటూ వచ్చాయి. ఇప్పటివరకు పార్టీ ఇంత పటిష్టంగా నిలవడానికి కారణం కార్యకర్తలే. ఇప్పుడు బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలు గుదేశం పార్టీ ఉంటుంది. నియోజకవర్గంలోని 34 పంచాయతీలకు, 54 డివిజన్లకు కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. మొన్నటి ఎన్నికల్లో క్లస్టర్ వ్యవస్థ పనితీరు అత్యంత అద్భుతం. గత ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజార్టీ రావడంలో నియోజకవర్గ స్థాయి క్లస్టర్ కమిటీలే అత్యంత కీలకం. ఇదే వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసు కుంటున్నాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించాలి. పార్టీని ప్రభుత్వాన్ని అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలి. వీలైనంత త్వరగా 1.60 ఎకరాల్లో పార్టీ కార్యాలయాన్ని కూడా నిర్మించుకోబోతున్నామని తెలిపారు.

**చంద్రన్న భరోసాతో రాష్ట్రానికి పెట్టుబడులు**

2014-19 మధ్య అనేక పెట్టుబడులు తీసుకొచ్చాం. జగన్‌రెడ్డి వచ్చాక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. చంద్రబాబు కల్పించిన భరోసాతో మళ్లీ ఈ రోజు 13 లక్షల కోట్ల పెట్టుబడు లొచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విధానాలను పరిశీలించి అధ్యయనం చేసి 25 పాలసీలు తీసుకొచ్చాం. పరిశ్రమలకు అందించే రాయితీలు, తోడ్పాటు గురించి ప్రకటించాం. చట్టంలో ఉన్న లోపాలను సవరించడంతో కనీవినీ ఎరుగని రీతిలో పెట్టుబ డులొచ్చాయి.

దీనంతటికీ కారణం బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు మాత్రమేని తెలిపారు. ప్రపంచంలో తొలిసారిగా అమెరికా తర్వాత రెండో డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేశారు. గూగుల్ కోసం ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా చంద్రబాబుపై నమ్మకంతో ఏపీలో రూ.1.32 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా మచిలీప ట్నం పోర్టును గేట్ వే ఆఫ్ అమరావతిగా అభివృద్ధి చేయాలని చంద్రబాబు పని చేస్తున్నారు. మరో ఏడాది కాలంలో పోర్టును పూర్తి కాబోతోంది. పోర్టుకు అనుబంధంగా వచ్చే పరిశ్రమలకు మన సహకారం ఎంతో అవసరం. అదే సమయంలో స్థానిక సమస్యలను కూడా వీలైనంత వరకు పరిష్కరిస్తాను. ప్రతి పేద వాడికి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం నడచు కుంటోంది. పెన్షన్ల మంజూరులో కూడా ఉదాసీనంగా వ్యవహరి స్తున్నాం. భర్త చనిపోయిన వారికి, వృద్ధులకు వీలైనంత త్వరగా పెన్షన్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నాం. స్థానిక సంస్థల్లో కూటమి పార్టీ నాయకులతో కలిసి అడుగేద్దాం. గెలుపే లక్ష్యంగా ముందుకు నడుద్దాం. ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరిద్దామని పిలుపుని చ్చారు. గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ కార్పొరేష న్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, హసీం బేగ్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వేమూరి సాయి, ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అంబల్ల గోవింద్, మహమ్మద్ కరీముల్లా, జిజ్జువరపు రమేష్, సెక్రటరీలు చలపతి రాజేశ్, తిరుమాని నారాయణ, తాడపర్తి నిరంజన్, ట్రెజరర్ ఐనాల లక్ష్మణరావు, మండల కమిటీ ఉపాధ్యక్షులు గంటా ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పంచకర్ల శివాజీ గణేష్, దేవనబోయి వెంకటేశ్వరరావు, మణిపల్లి మునిధర్‌రావు, సెక్రటరీలు పెరుబోయిన వెంకటయ్య, చిరివెళ్ల వెంకటేశ్వరరావు, దావు శ్రీనివాసరావు, ట్రెజరర్ కంచర కిషోర్ బాబు పాల్గొన్నారు.

# కాపు భవన్‌కి మరో కోటి ప్రకటించిన మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో అసంపూర్తిగా ఉన్న కాపు భవనాన్ని పూర్తి చేస్తానని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. దాని అభివృద్ధికి తన పిల్లలు కోటి రూపాయలు ఇస్తారని ఆయన ప్రకటించారు. దాంతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మరో కోటి రూపాయలు ఇప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆ చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానని వివరించారు. కాపు భవన్‌లో ఆదివారం జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో సతీమణి రమాదేవితో కలిసి ఆయన పాల్గొన్నారు. మంత్రి దంపతులకు కాప్స్ రాక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాపు భవన్‌లో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శించిన మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లోనే కాపు భవన్‌కు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేశామన్నారు. అప్పట్లోనే తన కుటుంబం తరపున కాపు భవనానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం కాపు భవన్, బీసీ భవనాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుతం కాపు భవన్‌ను చూస్తే బాదేస్తుందని నారాయణ వ్యాఖ్యానించారు. కాపు భవన్ మరమతులకు రూ.60 లక్షలు అవుతుందని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాపు భవన్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బలిజ కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



# యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిర్విరామ కృషి

- **అందరికీ అందుబాటులో కమ్యూనిటీ హాళ్లు**
- **అద్దంకి నియోజకవర్గంలో రూ.6.90 కోట్లతో నిర్మాణం**
- **విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**
- **కొప్పెరపాడులో బీసీ కమ్యూనిటీ హాలు ప్రారంభించిన మంత్రి**



అద్దంకి (చైతన్యరథం): ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, అన్ని వర్గాల వారికీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం, జే.పంగులూరు మండలంలోని టి.కొప్పెరపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన బీసీ వడ్డెర కమ్యూనిటీ హాలును, గోకులం షెడ్డును ఆదివారం నాడు మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.90 కోట్ల వ్యయంతో 20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో తొలుతగా నిర్మాణం పూర్తి చేసుకున్న వడ్డెర కమ్యూనిటీ హాలును అతి తక్కువ సమయంలో నాణ్యతగా నిర్మించారని కితాబునిచ్చారు. కమ్యూనిటీ హాళ్లను వివిధ కార్పొరేట్ సంస్థలతో పాటు పరిశ్రమల యాజమాన్యాలు, దాతలు తమ సీఎస్‌ఆర్ నిధులతో నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎస్‌ఆర్ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ముందుకు వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కొప్పెరపాడు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి విద్యుత్ సంస్థల నుంచి రూ.20 లక్షల సీఎస్‌ఆర్ నిధులను అందజేసిందని విషయాన్ని మంత్రి గొట్టిపాటి వివరించారు.

**ప్రజలకు అందుబాటులో..**

ఊరిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. ఊరి బయట నిర్మిస్తే ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు. జే.పంగులూరు మండలంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న కొండమూరు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న కొండమంజులూరు కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పంగులూరు బీసీ యాదవ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న తక్కెళ్లపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న బూధవాడ ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న అలవలపాడు ముస్లిం కమ్యూనిటీ హాలు నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. సంతమాగులూరు మండలంలో రూ.9.5 లక్షలతో నిర్మిస్తున్న ఏల్చూరు కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మాలపాడు కాపు కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కామేపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కుందుర్రు బీసీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న పరిటాలవారి పాలెం బీసీ కమ్యూనిటీ హాలుతో పాటు బల్లి కురవ మండంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న వైదన ముస్లిం కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మినేనివారి పాలెం ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కొరిశపాడు మండలంలో రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టిన రావినూతల ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న ప్రాసంగులపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎస్టీ కమ్యూనిటీ హాళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

**యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు...**

ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లి యువతకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎంతో మంది ఒప్పందాలు చేసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు రాబోతున్నాయని మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువత ఇకపై ఉద్యోగాల కోసం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఇబ్బందులకు గురి చేసిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. భర్తలు చనిపోయిన వారి భార్యల వితంతు పెన్షన్లను కూడా నిలిపి వేసి అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకేసారి లక్షన్నర మంది వితంతువులకు పెన్షన్లు అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా దాదాపు రూ.33 వేల కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రం, దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. అర్హులైన అందరికీ పెన్షన్లు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

**చివరి ఎకరానికి కూడా సజావుగా నీరు**

స్థానికుల విజ్ఞప్తి మేరకు టి.కొప్పెరపాడులో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఇప్పటికే రూ.4.50 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పిన ఆయన, అనంతరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అదే విధంగా రెండు గుళ్లకు కూడా ధూప, దీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మోటుపల్లి నుంచి కుంద వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిలో కలిపేందుకు కేంద్రానికి విజ్ఞప్తి పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం బల్లికురవ మండల పరిధిలోని ముక్తేశ్వరం మేజర్ కాలువ పూడిక తీత పనులను మంత్రి పరిశీలించారు. చివరి ఎకరానికి కూడా సజావుగా నీరు పారేలా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**టీ కొట్టు వద్దే సమస్యల పరిష్కారం...**

జే.పంగులూరు మండలం రామకూరు వద్ద ప్రజలతో కలసి టీ తాగిన మంత్రి గొట్టిపాటి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలకు సంబంధించి వెంటనే పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రామకూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన మహ్మద్ వలి కుటుంబ సభ్యులను కలిసి తన సానుభూతి తెలిపారు. ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన దొడ్డక శ్రీను కుమారుడు చిన్నారి అభిరామ్‌ను పరామర్శించారు. అదే విధంగా కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న మస్తాన్ రావుకు మంత్రి గొట్టిపాటి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాస్తవాలను సమాధి చేసేందుకే సతీష్ హత్య

- **కుట్రలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్**
- **యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్**



మంగళగిరి(చైతన్యరథం): పరకామణిలో జరిగిన చోరీపై ఫిర్యా దు చేసిన టీటీడీ మాజీ విజిలెన్స్ ఏవీఎస్ఓ సతీష్‌కుమార్‌ది ముమ్మాటికీ వైసీపీ నేతలు చేసిన హత్యేనని ఏపీ యాదవ కార్పొ రేషన్ చైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాక్ష్యాలను తారు మారు చేసేందుకే సతీష్ కుమార్‌ను అత్యంత దారుణంగా హతమార్చారు. వివేకా హత్య కేసులో సాక్ష్యులను ఏ విధంగా హత మార్చారో ఇప్పుడు పరకామ ణిలో ఒక్కొక్కరిని హతమారుస్తున్నారు. ఈ అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిపై దాడులకు దిగారు.. ఇప్పుడు సతీష్‌కు మార్‌ను హతమార్చారు. వాస్తవాలను సమాధి చేసేందుకే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు. హత్య చేసి ఆత్మహ త్యగా చిత్రీకరిస్తున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఒక నేరంలో భాగస్వాములైన వారిని, కీలక సాక్షులను ఒక్కొక్కరిని తొలగించడం ద్వారా కేసును ముందుకు కదలనీయకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. 2023లో భూమన టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న నెలరోజుల్లోనే సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చి నిందితుడు రవికుమార్, ఫిర్యాదుదా రుడు సతీష్‌కుమార్‌లతో సంతకాలు చేయించాడు. సతీష్ కుమార్ పై ఒత్తిడి తీసుకువచ్చి రాజీ చేయటం జరిగిందని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎమ్.గిరిధర్‌రావు రిపోర్టు ఇచ్చాడు. హత్యలు చేయటం..సీబీఐ ఎంక్వయిరీ అని అడగటం వైసీపీకి అలవాటు. వివేకా హత్య జరిగి ఏడేళ్లు దాటింది.. దాని గురించి కూడా విచారణ అడగాలి కదా? అని ప్రశ్నించారు. సతీష్ కుమార్ మీద ఉన్న ప్రేమ వివేకా మీద లేదా? అని ప్రశ్నించారు. భూమనతో సహా వైసీపీ ముఠా కీలకమైన కేసులో సాక్షి అనుమానాస్పదంగా చనిపోతే ఆత్మహత్య అని ఎలా అంటారు? వైసీపీ నేరంలో పాలు పంచుకున్న ఒక్కొక్కరు బయటకు వచ్చి తెగేసి చెపుతున్నారు.. హై కమాండ్ చెపితే చేశామని అంటున్నారు. వివేకా హత్య కేసు, పరిటాల హత్య కేసు, పరకామణి కేసు ఇలా అన్ని నేరాలకు, స్క్రిప్టెడ్ డ్రామాలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్ల ప్యాలెస్. హత్య జరిగిన వెంటనే భూమన తిరుపతిలో ప్రెస్‌మీట్ పెట్టి పరకామణి కేసులో తన పేరు చెప్పమని సతీష్‌పై ఒత్తిడి తెచ్చినందువల్లే ఆత్మహత్య చేసుకున్నాడని అబద్ధాలు చెప్పారు. మీ వైసీపీ నేతల చరిత్ర మొత్తం నేర చరిత్రే. పరిటాల రవిహత్య కేసు సాక్షులను ఇలాగే చంపుకొచ్చారు. బాబాయి వివేకాను హత్య చేసిన వారిని కూడా లేపేశారు. చివరకు కలియుగ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు పరకామణిలో అవినీతికి పాల్పడిన వారిని కాపాడేందుకు కూడా హత్యలు చేస్తున్నారు. ఇవన్నీ బహిర్గతమయ్యాయి. సతీష్ కుమార్ రెండో విచారణకు వెళుతూ హత్యకు గురయ్యాడు. వైసీపీ నాయకులు శ్రీవారి హుండీ డబ్బుల్లో కూడా లాలూచీ పడి వారి ప్రాపర్టీని వైసీపీకి చెందిన కుటుంబసభ్యులు కైవసం చేసుకున్నారు. విషయం గ్రహించిన కోర్టు విచారణకు ఆదేశిం చగా.. విచారణ క్రమంలో హత్యలకు తెగబడ్డారు. వైసీపీ నాయ కులు ధర్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు జగన్‌కు బంధు వులు. వారిని శ్రీవారి ఆలయంలో ఉన్నత పదవుల్లో నియమించి దోపిడీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. తిరుమల లో రూ.1600 కోట్లు సివిల్ వర్కులు చేసి ధనాన్ని దోచేశారు. అన్నింటికి బరితెగించారు. పైగా మాజీ చైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. ఇకనైనా కోర్టు విచా రణకు సహకరించాలని హితవుపలికారు. కేసు విచారణ అధికారులకు కూడా పూర్తిస్థాయి భద్రత కల్పించాలని కోరారు. నిందితులుగా ఉన్న వారిని విచారణ పూర్తయే వరకు అదుపు లోకి తీసుకోవాలి. జగన్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి వీరందరిని బహిరంగంగా విచారించాలని డిమాండ్ చేశారు. జగన్‌ను అరెస్టు చేయాలి, కేంద్ర బిందువు అయిన ధర్మారెడ్డిని కూడా అరెస్టు చేయాలి. ఇలాగే వదిలేస్తే హత్యల పరంపర కొనసాగుతూనే ఉంటాయి. పరిటాల రవి హంతకు లను చంపినట్లు పరకామణి సాక్షులను చంపాలని చూస్తున్నారు. కడప రాజకీయాలకు స్వస్తి పలకాలి. రాజారెడ్డి శాసనం అంత మవ్వాలి. వైసీపీ పాలనలో నెయ్యిలో అవినీతి జరిగింది. దర్శ నాలు, ప్రసాదాలు, హుండీ లెక్కింపులో అవినీతి జరిగింది. స్వామి వారిని అడ్డం పెట్టుకుని వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టీటీడీని ధ్వంసం చేశారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించాలని కోరారు.



## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం

- **భోగాపురంతో కలిపే మాస్టర్ ప్లాన్ రోడ్లు 6 నెలల్లో పూర్తి**
- **వీఎంఆర్డీఏ సమీక్షలో మంత్రి నారాయణ**

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ నగరాన్ని భోగాపురం విమానాశ్రయంతో కలిపే మాస్టర్ ప్లాన్ రోడ్లను 6 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. విశాఖలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఆదివారం అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. వీఎంఆర్డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులు, రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం, కొత్తవలస వద్ద 120 ఎకరాల్లో థీమ్ బేస్డ్ సిటీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని వివరించారు. విశాఖ మాస్టర్ ప్లాన్ డిజైన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామన్నారు.

చైతన్యరథం

# పోషకాహారం కోసమే ఎగ్ కార్ట్స్

- కొండపి నియోజకవర్గానికి ఆరు మంజూరు
- మహిళలకు రూ.50 వేల ఆర్థిక సహాయం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కొండపి (చైతన్యరథం): రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ మరియు ఎన్ఈసీసీ (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) వారి సహకారంతో కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఎగ్ కార్ట్స్ తోపుడు బండ్లను ఆదివారం మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలలో ఆర్థిక పరిపుష్టిని, సామాజిక భద్రత దిశగా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో డీఆర్‌డీఏ వెలుగు స్వయం సహాయక బృంద మహిళలకు ఎగ్‌కార్ట్ తోపుడుబండ్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 వేల ఆర్థిక సహాయం చేస్తుంద న్నారు. ఈ ఎగ్ కార్ట్స్ ఏర్పాటు ద్వారా కోడిగుడ్లు వాటి ఉత్ప త్తులను మహిళలు వినియోగించి వారిలోని పౌష్టికాహార లోపా న్ని అధిగమించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక ఎగ్ ఎగ్‌కార్ట్స్ బండి ఏర్పాటుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెం చుతామన్నారు. కొండపి నియోజకవర్గంలోని ఆరు నియోజక వర్గాలకు ఆరు ఎగ్ కార్ట్స్ బండ్ల ఏర్పాటుకు లబ్ధిదారులను గుర్తించి బండి ఏర్పాటుకు ఆర్థిక సాయం చేశామన్నారు. పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఇంటికొక పారిశ్రా మికవేత్త లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, స్వయం ఉపాధి ప్రోత్సాకాలతో పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన దిశగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తు న్నామన్నారు. మహిళలు స్వయం ఉపాధికి ఎగ్ కార్ట్స్ ఉపయో గపడతాయన్నారు. కొండపి నియోజకవర్గంలోని 6 మండలాల కు ఆరు ఎగ్ కార్ట్స్ మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

# రాష్ట్ర దిశను మార్చిన సీఐఐ సదస్సు

**ప్రతి జిల్లాకు పరిశ్రమలు, ఉద్యోగాలు - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ నిలిచి పోయిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంతగా శ్రమిస్తున్నారో నిరూపించింది. పెట్టుబడు లకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన సత్తాను చాటారు. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబ డులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. మిగిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు రావడం ఏపీ పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వెళ్లడం.. ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధ తకు నిదర్శనం. సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత లభించింది. ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చారు. సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేశారని ప్రశంసించారు.

# పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- చంద్రబాబు, లోకేష్‌ల శ్రమకు నిదర్శనం
- వారి మార్గంలోనే మేము పయనిస్తాం
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చడంలో చంద్రబాబు, లోకేష్‌ల శ్రమ ఎనలేనిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశంసించారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది ప్రతినిధులు విశాఖ సీఐఐ సమ్మిట్‌కు వచ్చారు. ఇంత పెద్ద ఎత్తున ఈ సమ్మిట్ నడపడం గొప్ప విషయం. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల కోసం పెట్టిన సమ్మిట్‌లో భోజనాల కోసం కొట్టుకున్నారు..ఇన్ని వేల మందిని సమన్వ యపరిచి సమ్మిట్ నిర్వహించడం చాలా అరుదైన విషయం. ఎంతో కష్టపడి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం సామాన్య విషయం కాదు. దేశ విదేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషి అద్వితీయం. జగన్‌రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయి. పెట్టుబడుల వికేంద్రీకరణ, వేగంగా రాయలసీమ అభివృద్ధి, పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం ఇది ప్రభుత్వ వికేంద్రీ కరణ నిబద్ధతకు నిదర్శనం. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబ డుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సీఐఐ భాగస్వా మ్య సదస్సు నిలిచింది. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమా నంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీ లను గైడ్ చేశారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయి. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం. రెండురోజుల్లోనే భారీఎత్తున ఒప్పందాలు కుదు ర్చుకుని పెట్టుబడులు తేవడం చంద్రబాబు, లోకేష్ స్పష్టమైన విజన్‌కు నిదర్శనం. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అంచనాలకు మించి పరిశ్రమలు రాష్ట్రం వైపు రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చిందని నిరూపితమైంది. సదస్సుకు ఒకరోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైంది. రూ.3,65,304 కోట్లు పెట్టుబ డులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం బలపడింది. తొలిరోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి సోపానం. ఏపీ సీఆర్ డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందా లు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. సీఎం చంద్రబాబు ఈ 17 నెలల కాలంలో 20 ఇండస్ట్రియల్ పాలసీలు తెచ్చారు. పర్యాటక రంగాన్ని ఎంతో అభివృద్ధి పరుస్తున్నారు. కంపెనీలు ప్రజలకు బాగా ఉపయోగప డాలి, యువతకు ఉద్యోగాలు రావాలన్నదే ఆయన ఉద్దేశం. కంపెనీలు పెట్టడానికి ముందుకొచ్చేవారికి నష్టం చేకూరకూడ దనేదే ఆయను ఆలోచన. గతంలో చంద్రబాబు పంచిన ఫలాలు నాలాంటి వారందరో నేటికీ అనుభవిస్తున్నారు. నా పిల్లలు సైతం అనుభవిస్తున్నారు. లక్షలాది మంది చంద్రబాబు ఫలాలు అందుకున్న వారిలో ఉన్నారు. అన్నింటిలోనూ ఆయన దూరదృష్టి కనబడు తోంది. లోకేష్ మమ్మల్ని ప్రోత్సహిస్తూ మీరంతా మిస్సైల్స్ లాగా పనిచేయా లంటూ మమ్మల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. వారు చూపిన మార్గంలోనే మేం నడుచుకుంటాం. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందగలదని తెలిపారు.

# విశాఖ సమ్మిట్.. ఓ కొత్త గమనం!

- ఏపీ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదిక
- సీఎం చంద్రబాబు అనుభవం, సమర్థత రాష్ట్రానికి వరం
- టీడీపీ మీడియా కోఆర్డినేటర్ సతీష్‌బాబు



అమలాపురం (చైతన్య రథం): ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమించారో.. సూపర్ హిట్టయిన సీఐఐ భాగస్వామ్య సదస్సే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు వ్యాఖ్యానించారు. ఈ సదస్సుతో పెట్టుబడుల యుగానికి పునాది పడటమే కాదు, ఏపీపై గ్లోబల్ దృష్టి మళ్లీ కేంద్రీకృతమైందని వ్యాఖ్యానించారు. ఆదివారం అమలాపురంలో మీడియాతో మాట్లాడుతూ.. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలప డంలో చంద్రబాబు అనుభవం, సమర్థత మరోసారి నిరూపణ అయ్యింద న్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమా నంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేయడంలో నాయకత్వ సమర్థతను ప్రదర్శించారన్నారు. విజనరీ చంద్రబాబు చేపట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే.. ఏపీలో పెట్టుబడుల సునామీకి కారణమైందన్నారు. రంగాలవారీ పాలసీలు రూప కల్పనచేసి, సింగిల్ విండో సిస్టమ్‌లో వేగంగా అనుమతులివ్వడం వంటివి పరిశ్రమల ఆకర్షణకు ప్రధాన ఆయుధమైందన్నారు. సమ్మిట్ నిర్వహించిన 48గంటల వ్యవధిలో లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకో వడం చంద్రబాబు, లోకేష్ ముందస్తు ప్రణాళికలకు నిలువెత్తు నిదర్శనమని సతీష్‌బాబు స్పష్టం చేశారు. 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలకు అంగీకారం తెలుపడం.. రాష్ట్రాభివృద్ధి పట్ల, నాయకత్వంపట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఏపీవైపు పరుగులు తీయడం.. చంద్రబాబు, లోకేష్ నాయకత్వానికి ప్రతీక అని.. ఏపీ అభివృద్ధి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చిందని నిరూపితమైందన్నారు.

జగన్‌రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి ఏపీనుంచి మరలిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీవంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రంలోకి అడుగుపెట్టేందుకు ఉద్యుక్తుల వ్వడం –ఏపీ సాధించిన గొప్ప విజయంగా సతీష్‌బాబు అభివర్ణించారు. పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా.. మూడు ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనివ్వడం.. ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనమన్నారు. "నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్‌వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. నేడూ ప్రధాన ప్రాంతాలను ప్రధాన పరిశ్రమలను సాధించి.. భవిష్యత్ ఏపీకి బలమైన పునాదులు వేయడం సీఎం చంద్రబాబుకు సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. సీఐఐ సమ్మిట్ పవర్ సెక్టార్‌లో కుదుర్చుకున్న అధికశాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం, రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి శ్రద్ధకు నిదర్శనం కాకపోదన్నారు. డ్రోన్, రెన్యూవబుల్ ఎనర్జీ, మాన్యుఫ్యాక్చరింగ్, టాక్స్ టైల్ హబ్‌గా రాయలసీమను, క్వాంటం, ఆక్వా, పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీయల్ హబ్, హార్టికల్చర్, పెట్రో కెమికల్, ఎడ్యుకేషన్, హెల్త్, మెడికల్ హబ్‌గా కోస్తాంధ్రను, డేటా టెక్, ఐటి, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ హబ్‌గా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందనుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సు విశాఖలోనే నిర్వహించినా.. సాధించిన పెట్టుబడులు యావత్ రాష్ట్రానికి విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసే స్పష్టమైన ప్రణాళికతో –కూటమి ప్రభుత్వం భవిష్యత్‌వైపు అడగులేయడం రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ సతీష్‌బాబు వ్యాఖ్యానించారు.

# పారిశ్రామిక యవనికపై చంద్రబాబు - లోకేష్ ప్రకంపనలు

విశాఖపట్నం సీఐఐ సదస్సు కేవలం పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదు, కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పట్ల తన విధానంలో తీసుకొచ్చిన సమూల మార్పును ప్రతిబింబించింది. అనుమతులను వేగవంతం చేయడం, తక్షణ ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదాన్ని ఆచరణలో చూపింది. ఈ వేగం, పెట్టుబడుల ప్రవాహానికి దారితీసి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నూతన ఉత్సాహాన్ని, కొత్త ఒరవడిని సృష్టించింది.

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సదస్సును ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, వివిధ దేశాల ప్రతినిధులు, దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి మరింత ముందుకెళ్లి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కొత్త విధానాన్ని అమలు చేస్తోందనేందుకు ఈ సదస్సు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. సదస్సులో ప్రధాన అంశం ఏమిటంటే.. అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్న వెంటనే, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) అక్కడికక్కడే జారీ చేసి, సంస్థల యాజమాన్యాలకు అందించడం. ఇది సీఎం చంద్రబాబు పనితీరు, మంత్రి లోకేష్ వేగానికి, పారిశ్రామికవేత్తల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది.

సాధారణంగా, ఎంఓయూల తర్వాత ప్రభుత్వ అనుమతులు, ఉత్తర్వుల జారీకి చాలా సమయం పడుతుంది. కానీ ఈ తక్షణ స్పందన (Real-time approvals) అనేది పెట్టుబడిదారులలో నమ్మకాన్ని, ఉత్తేజాన్ని పెంచింది. సదస్సులో మొత్తం రూ. 13.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల కోసం 613 ఎంఓయూలు కుదిరాయి. వీటి ద్వారా సుమారు 16.31 లక్షల మందికి ఉద్యోగావకాశాలు ఏర్పడతాయి. ప్రభుత్వం మొదట్లో లక్ష్యంగా పెట్టుకున్న మొత్తం కంటే, వాస్తవంగా కుదిరిన ఒప్పందాల మొత్తం దాదాపు 30-40% వరకు అధికంగా ఉంది.ఈ భారీ మొత్తంలో పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడమే కాకుండా, పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను సృష్టించగలవు. ఇది ఆంధ్రప్రదేశ్.. పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా నిలబడుతోందనే సందేశాన్ని ప్రపంచానికి పంపింది.

ఈ సదస్సులో దేశీయ పారిశ్రామికవేత్తలతో పాటు, దాదాపు 72 దేశాల నుండి 522 మందికి పైగా విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొనడం కూడా రాష్ట్రానికి కేంద్ర మద్దతు లభించిందని సూచించింది.

గతంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలు కూడా తిరిగి రావడానికి ఆసక్తి చూపడం, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం, రాష్ట్ర పాలన, విధానాలపై ప్రపంచ పెట్టుబడిదారులకు తిరిగి విశ్వాసం ఏర్పడిందనడానికి సంకేతం.

రానున్న 10 సంవత్సరాలలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. కుదిరిన అన్ని ఎంఓయూలను తదుపరి 3 సంవత్సరాలలో సాకారం (Grounding) చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇవి కేవలం కాగితాలపై ఒప్పందాలు కాదు, నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితులు, అమలుకు సంబంధించిన ప్రణాళికలతో కూడిన కార్యాచరణ-ఆధారిత (Action-oriented) విధానాన్ని సూచిస్తుంది.

## కీలక రంగాలలో పెట్టుబడుల ఆకర్షణ

రికార్డు స్థాయిలో పెట్టుబడులు కేవలం ఒక రంగంలోనే కాకుండా, రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు రంగాలలో కేంద్రీకృతమయ్యాయి.

ఎనర్జీ (పునరుత్పాదక శక్తి- అత్యధిక వాటా): గ్రీన్ ఎనర్జీకి రాష్ట్రం ఇస్తున్న ప్రాధాన్యతను, తీర ప్రాంత వనరులను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యాన్ని సూచిస్తుంది.

**ఐటీ, ఎలక్ట్రానిక్స్ (గణనీయమైన వాటా):** విశాఖ, తిరుపతి వంటి నగరాలను టెక్నాలజీ హబ్‌లుగా మార్చడానికి ఉన్న నిబద్ధత.

పారిశ్రామిక మౌలిక సదుపాయాల్లో భారీ పెట్టుబడులు: పోర్టులు, లాజిస్టిక్స్, పారిశ్రామిక పార్కుల అభివృద్ధి ద్వారా రవాణా, వాణిజ్యం బలోపేతం.

**పెట్రో కెమికల్స్ (కీలకమైన వాటా):** కాకినాడ, విశాఖ వంటి ప్రాంతాలలో భారీ పరిశ్రమల ఏర్పాటు.

MSMEs (చిన్న, మధ్య తరహా పరిశ్రమలు- ముఖ్యమైన ప్రోత్సాహం): రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పారిశ్రామిక అభివృద్ధిని వికేంద్రీకరించడం.

పెట్టుబడిదారులు వేగవంతమైన అనుమతులు, విధానాల పట్ల సంతృప్తి చెందారనడానికి ఈ భారీ పెట్టుబడులే నిదర్శనం. తక్షణ అనుమతుల విధానం (Spot Approvals) పెట్టుబడుల వేగాన్ని పెంచింది.

**ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజం:** ఈ పెట్టుబడులు రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP) వృద్ధికి గణనీయంగా దోహదపడతాయి, తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ చురుకుగా మారుతుంది.

**రాష్ట్ర ప్రతిష్ట పెరుగుదల:** ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ దేశీయంగా, అంతర్జాతీయంగా అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా తన స్థానాన్ని తిరిగి పటిష్టం చేసుకుంది. ఈ రికార్డు స్థాయి పెట్టుబడులు కేవలం సంఖ్యల పరంగానే కాక, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలిచాయి.

## అత్యధిక పెట్టుబడులు వచ్చిన రంగాలు

విశాఖ సదస్సులో ప్రధానంగా ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాలు అగ్రస్థానంలో నిలిచాయి.

**ఎనర్జీ రంగం:** ఇది పెట్టుబడులలో అత్యధిక వాటాను కలిగి ఉన్న ముఖ్యమైన రంగం. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక శక్తి (Renewable Energy), ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై అధికంగా దృష్టి సారించింది. తీర ప్రాంతంలో పవన, సౌర విద్యుత్ ఉత్పాదనకు అనుకూలత ఉండటంతో ఈ రంగంలో భారీ ఒప్పందాలు కుదిరాయి. ఈ పెట్టుబడులు రాష్ట్రాన్ని భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడానికి దోహదపడతాయి. అనేక పెద్ద సంస్థలు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం భారీ మొత్తంలో నిధులు కేటాయించాయి.

## మౌలిక సదుపాయాలు (Infrastructure)

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గణనీయమైన పెట్టుబడులు వచ్చాయి. ప్రధానంగా పోర్టులు, లాజిస్టిక్స్, పారిశ్రామిక పార్కులు, గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఒప్పందాలు కుదిరాయి. ఇతర పరిశ్రమలు (ఉదాహరణకు.. తయారీ, ఎగుమతి) వృద్ధి చెందడానికి పటిష్టమైన మౌలిక సదుపాయాలు అత్యంత అవసరం. పోర్టుల అభివృద్ధి ఎగుమతి-ఆధారిత పరిశ్రమలకు ఊతం ఇస్తుంది.

## ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్

ఈ రంగం ఉద్యోగావకాశాల కల్పన పరంగా అత్యంత కీలకం. ఐటీ, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లను విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు. ఈ పెట్టుబడులు ఉన్నత సాంకేతికత, నైపుణ్యం అవసరమయ్యే ఉద్యోగాలను సృష్టిస్తాయి, తద్వారా స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## పారిశ్రామికాభివృద్ధి, తయారీ (Manufacturing)

తయారీ రంగంలో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ముఖ్యంగా పెట్రోకెమికల్స్, ఫార్మా, ఇతర భారీ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. తయారీ రంగంలో పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక ఉత్పత్తిని పెంచడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు వృద్ధి చెందడానికి దోహదపడతాయి.

## ముఖ్య సంస్థలు, వాటి భారీ ప్రణాళికలు

విశాఖ సదస్సులో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలోని అనేక దిగ్గజ సంస్థలు పాల్గొని, రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులను చేపట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

### 1. ఆదిత్య బిర్లా గ్రూప్

**రంగం:** వివిధ రంగాలు (ఎనర్జీ, సిమెంట్, ఫైబర్స్).

**ప్రణాళిక:** గ్రీన్ హైడ్రోజన్: పునరుత్పాదక శక్తి, గ్రీన్ హైడ్రోజన్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

**ఉత్పత్తి విస్తరణ:** రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యూనిట్లను విస్తరించడం ద్వారా తమ కార్యకలాపాలను బలోపేతం చేసుకోవాలని యోచిస్తోంది.

### 2. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

**రంగం:** టెలికాం, ఎనర్జీ, రిటైల్.

**ప్రణాళిక:** గ్రీన్ ఎనర్జీ, సోలార్ యూనిట్స్: భారీ స్థాయిలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను, ముఖ్యంగా సోలార్ ప్యానెల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు ఉన్నాయి.

**5జీ నెట్‌వర్క్:** రాష్ట్రవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించడానికి, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి పెట్టుబడి పెట్టడం.

### 3. అదానీ గ్రూప్

**రంగం:** పోర్ట్స్, లాజిస్టిక్స్, ఎనర్జీ.

**ప్రణాళిక:** మౌలిక సదుపాయాలు: పోర్టులు, లాజిస్టిక్స్ కార్యకలాపాల విస్తరణ.

పవర్ ప్రాజెక్టులు: ఎనర్జీ రంగంలో పెట్టుబడులు, ముఖ్యంగా పవర్ ప్లాంట్ల ఏర్పాటు.

### 4. అరబిందో గ్రూప్

**రంగం:** ఫార్మా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.

**ప్రణాళిక:** ఫార్మా యూనిట్స్: ఇప్పటికే ఉన్న ఫార్మా కార్యకలాపాలను విస్తరించడం, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రాలను బలోపేతం చేయడం.

పోర్ట్ డెవలప్‌మెంట్: రాష్ట్రంలోని పోర్టుల మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం.

### 5. లూలూ గ్రూప్ ఇంటర్నేషనల్

**రంగం:** రిటైల్, వాణిజ్య కన్వెన్షన్ సెంటర్లు, మాల్స్. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన షాపింగ్ మాల్స్, కన్వెన్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడం. ఇది ఉపాధిని, రిటైల్ రంగాన్ని బలోపేతం చేస్తుంది.

### 6. జపాన్, కొరియా కంపెనీలు

**ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్:** జపాన్, కొరియా దేశాలకు చెందిన కొన్ని సంస్థలు ఎలక్ట్రానిక్స్ తయారీ, ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమల స్థాపనపై ఆసక్తి చూపాయి.

రిలయన్స్, ఆదిత్య బిర్లా వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెట్టడం, రాష్ట్ర పర్యావరణ అనుకూల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ దిగ్గజ సంస్థలు త్వరగా తమ ప్రాజెక్టులను కార్యరూపం (Grounding)లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం అండగా నిలుస్తుంది. మంత్రులు, అధికారులు వ్యక్తిగతంగా పెట్టుబడిదారులతో 24 ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొనటం ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది. పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తమ విధానాలను, అనుమతులను ఎంత స్పష్టంగా, దాపరికాలు లేకుండా అందించిందో ఈ పారదర్శకత తెలియజేస్తుంది.

**నిర్ణయాల్లో స్పష్టత:** ఏ ప్రాజెక్ట్‌కు ఏ అనుమతులు ఎందుకు వచ్చాయి, ఏ ప్రోత్సాహకాలు ఇస్తున్నామనే వివరాలను ముందే పారిశ్రామికవేత్తలకు స్పష్టంగా తెలియజేశారు.

**తక్షణ ఉత్తర్వులు:** అవగాహనా ఒప్పందాలు కుదిరిన వెంటనే సదస్సు వేదికపైనే సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) జారీ చేశారు. ఇది విధానపరమైన నిర్ణయాలు త్వరగా, బహిరంగంగా జరుగుతున్నాయనడానికి గొప్పనిదర్శనం.

**సింగిల్ విండో సిస్టం:** అనుమతుల ప్రక్రియను ఒకే వేదికపై (Single Portal) నిర్వహించడం ద్వారా, దరఖాస్తుదారుడు తమ దరఖాస్తు ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా తెలుసుకునే అవకాశం కల్పించారు. ఇది అధికారుల స్థాయిలో జరిగే జాప్యాన్ని తగ్గించి, పారదర్శకతను పెంచింది. పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన హామీలను, నిర్ణయాలను సకాలంలో, సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలే జవాబుదారీతనం.

**వేగవంతమైన అమలు:** 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది వేగవంతమైన అనుమతులను సూచిస్తుంది. ఒక ప్రాజెక్ట్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి (Grounding) ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించడం జవాబుదారీతనాన్ని పెంచుతుంది.

**పర్యవేక్షణ యంత్రాంగం:** కుదిరిన ఎంఓయూలను నిరంతరం పర్యవేక్షించడానికి, ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి మంత్రుల బృందాలు లేదా ప్రత్యేక పర్యవేక్షణ యూనిట్‌లను ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణ వ్యవస్థ, అధికారులు, విభాగాలపై నిర్దిష్ట కాలపరిమితులలో ప్రాజెక్టులను పూర్తి చేయాలనే బాధ్యతను మోపింది.

**పెట్టుబడిదారుల భద్రత:** పెట్టుబడిదారులకు ఏదైనా అడ్డంకి ఎదురైతే, దానిని ఫాస్ట్ ట్రాక్ విధానంలో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీలు అందుబాటులో ఉండటం.. తమ పెట్టుబడులకు భద్రత ఉందని, ప్రభుత్వం తమకు అండగా ఉంటుందనే నమ్మకాన్ని పెంచింది. పారదర్శకత, జవాబుదారీతనం అనే ఈ రెండు అంశాలు సదస్సులో రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆ పెట్టుబడులు వాస్తవ ప్రాజెక్టులుగా సాకారం కావడానికి కీలక పాత్ర పోషించాయి.

జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ, యూఏఈ వంటి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే దేశాల భాగస్వామ్యం బలంగా ఉంది. ఇంత పెద్ద ఎత్తున విదేశీ ప్రతినిధులు హాజరవడం వలన, ఆంధ్రప్రదేశ్ కేవలం దేశీయ పెట్టుబడుల గమ్యస్థానంగా కాకుండా, అంతర్జాతీయ పెట్టుబడులకు అనువైన వేదికగా గుర్తింపు పొందింది. జపాన్, కొరియా వంటి దేశాల నుండి పెట్టుబడులు రావడం వల్ల కేవలం డబ్బు మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ పారిశ్రామిక పద్ధతులుకూడా రాష్ట్రానికి అందుబాటులోకి వస్తాయి.

విదేశీ కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించడం వలన, ఇక్కడ తయారైన ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో ఎగుమతి అవకాశాలు పెరుగుతాయి. మొత్తంగా, ప్రపంచ దేశాల భాగస్వామ్యం ఈ సదస్సు విజయానికి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆర్థిక వృద్ధికి బలమైన మద్దతుగా నిలిచింది. ఈ సదస్సు ద్వారా, ప్రభుత్వం అనుమతుల జారీలో వేగాన్ని, పారదర్శకతను ప్రదర్శించి, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుండి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా ప్రయాణాన్ని ఆచరణలో నిరూపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు పట్టు వదలకుండా చేసిన ప్రయత్నాలు.. దేశ,విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంతోనే ఇది సాధ్యమైంది. అన్నింటికీ మించి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు, పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కారణంగా అసాధ్యం సుసాధ్యమైంది.



**ఎస్‌పీ సాహెబ్,**
**టిడిపి అధికార ప్రతినిధి**

# సర్వం కోల్పోయిన సత్యవతికి టీడీపీ శ్రేణుల అండ

## అగ్ని ప్రమాద బాధితురాలిని పరామర్శించన ఎమ్మెల్యే శిరీషాదేవి



అడ్డతీగల, (చైతన్యరథం): అనివార్యకారణాల వల్ల నష్ట పోయిన బాధితులను ఆదుకోవటంలో కూటమి శ్రేణులు ముందుటాయని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం మిరియాలవీధి గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుంజం సత్యవతి కుటుంబాన్ని మండలం పార్టీ అధ్యక్షుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజుతో కలిసి ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రమాదం జరిగిన విధానంపై ఆరా తీసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన వ్యక్తి భర్త పెదకాపు మరణించటం అదే రోజు గృహం కాలిపోవటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. బాధిత కుంటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే గృహ నిర్మాణశాఖ ద్వారా గృహం మంజూరుకు చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. అలాగే బాధిత కుటుంబానికి రెండు బియ్యంబస్తాలు, నిత్యావసర వస్తువులు, నూనెడబ్బా, దుస్తులు ఆమె అందజేశారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలియజేయాలన్నారు. వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఉపాధ్యక్షులు సూరిశెట్టి సురేష్, జెట్టి మధు, ఏఎంసీ డైరెక్టర్ గట్టి మాణిక్యం, యూనిట్ ఇంచార్జి ముప్పన మోహన్, యూనిట్ ఇంచార్జి పసగడుగుల తేజ, లబ్బర్తి తెదేపా పంచాయతీ అధ్యక్షులు వానపల్లి చిట్టిబాబు, వాడపల్లి గంగరాజు, నాయకులు కుంజం అబ్బాయిదొర, మిరియాల మల్లేశ్వరరావు, కుంజం లక్ష్మి, మిరియాల భాస్కరమ్మ, కృష్ణవేణి, మిరియాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ సదస్సుతో ఏపీకి మహర్దశ

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం, (చైతన్యరథం): కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు, స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ శ్రీ కర్రోతు బంగార్రాజుతో కలిసి అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడంపై కేక్ కట్ చేసి పత్రికా సమావేశంలో పాల్గొన్నారు, ఎంపీ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే లక్ష్యంతో విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ హిట్ అయిందన్నారు. పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తున్న విధానాలపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని ప్రసిద్ధ ంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఈ సదస్సులో మొత్తం 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో 613 ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. దీని ద్వారా సుమారు 16.31 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దేశ విదేశాలలో వున్న పారిశ్రామిక కంపెనీలతో ఒప్పందాలు కుదిర్చుకొని ఏపీలో అంచనాలకు మించి పెట్టుబడులను ఆకర్షించి తీసుకురావటంలో కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ సఫలమయ్యారన్నారు.

# తూర్పు కాపుల ఆత్మీయ కలయిక

## కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం, (చైతన్యరథం): గంట్యాడ మండలం, పప్పులపల్లిలో తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తూర్పు కాపు ఆత్మీయ కలయక, కార్తీక వన సమారాధన కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మక ప్రాధాన్యత, సాంప్రదాయాల ప్రాముఖ్యతను గుర్తుచేశారు. సమాజ అభివృద్ధి, శ్రేయస్సు కోసం తూర్పు కాపు సంఘం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తూర్పు కాపు సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు తన పూర్తి సహాయం, మద్దతు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ ( కర్రోతు బంగార్రాజు, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్, కడగల ఆనంద్, తదితర ముఖ్య నాయకులు, తూర్పు కాపు సంఘం అధ్యక్షులు, తూర్పు కాపు సంఘ ప్రతినిధులు, పజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాలొన్నారు.




విజయనగరంలో వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ బహుమతి ప్రదానం దృశ్యాలు, కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్య వైశ్య యువజన సంఘం కార్తీక వనభోజనాలు



కొత్తవలస, (చైతన్యరథం): ఎస్.కోట, కొత్తవలస మండలాలో ఆదివారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమాల్లో ఎస్ కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వైశ్యరాజ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రాలో పాల్గొని... తన చేతుల మీదుగా లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఆర్య వైశ్యల అభ్యున్నతి కోసం తాను కృషి చేస్తానని తెలుపుతూ, పనులు ప్రతిపాదిస్తే తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు

# సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, లోకేశ్‌కృషితో పెట్టుబడుల వెల్లువ

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి



కోవూరు, (చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా ఈనెల 14,15 తేదీలలో విశాఖలో జరిగిన ఏపీ సీఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతం అయిందని తద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ తెచ్చిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సు ఈనెల 15న ప్రారంభం కావాల్సి ఉండగా ఒక రోజు ముందే పారిశ్రామిక వేత్తలు విశాఖకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకోవడం మొదలు పెట్టారన్నారు. సదస్సు ద్వారా రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా, అంచనాల మించి 30 శాతం ఎక్కువ వచ్చాయన్నారు. ఈ సదస్సు లో 12 రంగాలలో రూ.23.26 లక్షల కోట్ల విలువ చేసే 613 ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం చేసుకొందన్నారు. దీని ద్వారా 16.31 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. వీటి ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయన్నారు. యువత కు బంగారు భవిష్యత్తుతోపాటు రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో వైసీపీ పాలనలో ఏపీ అంటేనే వణికి పోయి రాష్ట్రాన్ని విడిచిపోయిన పారిశ్రామిక వేత్తలు సైతం, చంద్రబాబు మీద ఉన్న నమ్మకంతో, ఈ భాగస్వామ్య సదస్సు ద్వారా మళ్ళీ ఏపీ కి బారులు తీరారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత 17 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇప్పుడు ఈ భాగస్వామ్య సదస్సు ద్వారా మరో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి దాదాపు రూ.23.26 లక్షల కోట్ల పెట్టుబడులుకు సంబంధించి ఒప్పందాలు జరిగాయి. భారతదేశ చరిత్రలోని ఇంత తక్కువకాలంలో ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం ఎప్పుడూ జరగలేదన్నారు.

# పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదిక

## సీఐఐ సదస్సు సక్సెస్‌పై కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు, (చైతన్యరథం): కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా భాగస్వామ్య సదస్సు నిలిచిందన్నారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారన్నారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్‌కు పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్‌ను చూపిందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అంచనాలకు మించి పరిశ్రమలు ఏపీ వైపు పరుగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్పైకి వచ్చిందని నిరూపించిందన్నారు. సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలయిందన్నారు. రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలో విశ్వాసం ఎలా ఉందో తేటతెల్లమైంది. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి గట్టి బలం. ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్ మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందన్నారు.



# పేద విద్యార్థులకు చదువును ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యం

## మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో అధునాతన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హై స్కూల్ ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్సీ స్కూల్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. వీఆర్ఎంసీ హైస్కూల్‌కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందచేసిందన్నారు. వీఆర్ఎంసీ స్కూల్ స్ఫూర్తితో మూలాపేట స్కూల్‌ని డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారన్నారు. రెండు ఫ్లోర్‌ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీ ని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్‌ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి లాబ్స్ , ఏ ఎం ఆర్ కంపెనీ లు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్ కి హామీ ఇచ్చి 15 స్కూల్స్ ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్ ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందతోపాటు 39 %డ% 40 డివిజన్ క్లస్టర్ ఇంచార్జి అన్నంగి ప్రసాద్,డివిజన్ అధ్యక్షుడు మనోహర్,జనరల్ సెక్రటరీ గౌతమ్ మధు సూదన్ రెడ్డి,40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని,యూనిట్ ఇంచార్జి అమ్మని .. టిడిపి ముఖ్య నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సీబీఎన్, మంత్రి లోకేశ్ ఏపీ ప్రజలకు వరం

## భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు



తాడేపల్లిగూడెం, (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సమ్మిట్ ఓ మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా భాగస్వామ్య సదస్సు నిలిచిందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభుని మురళి, సబ్బివిసు కృష్ణమోహన్, షేక్ బాజీ, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, ఏరుబండి సతీష్, షేక్ హాజీ, వెలగట్ల రాము, ఎడవల్లి లీలా కృష్ణ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సారథ్యంలో విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్

## ఫలించిన మంత్రి లోకేశ్ శ్రమ : పిఠాపురం టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ వెల్లడి



పిఠాపురం, (చైతన్యరథం): విశాఖ సదస్సు విజయవంతమైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో రాజావారి కోట ఆవరణలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ విశాఖ సదస్సులో కంపెనీలు భారీ సంఖ్యలో పాల్గొన్నాయన్నారు. 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 613 ఒప్పందాలతో, 16.31 లక్షల మందికి ఉద్యోగవకాశాలు వస్తాయని తెలిపారు. యు.కొత్తపల్లిలో 41 వేల కోట్లతో ఎఎమ్ గ్రీన్ మెటీరియల్స్ ఒప్పందం, 3 వేల మందికి ఉద్యోగావకాశాలు కుదిరించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో విశాఖ రెండవ ఆర్థిక రాజధానిగా తీర్చుదిద్దుతున్న మంత్రి లోకేష్. పరిశ్రమలు కోసం నిరంతరం శ్రమ పతుతున్నానన్నారు. పరిశ్రమల అధినేతలను నేరుగా కలిసి ఏపీకి వచ్చేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు భరోసా ఇవ్వడం ఆయనా పాలనానుభవానికి నిదర్శనమన్నారు. శ్రీకాకుళంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ముందుకొచ్చిన "ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా"తో ఒప్పందం కుదిరిందన్నారు. విశాఖ సమ్మిట్ భారీ విజయం సాధించిందన్నారు. సీఎం చంద్రబాబు కృషి ఫలించిందని, రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు కలిసి రావాలని ఎల్జీ కెమ్ ప్రతినిధులను కోరడం శుభ పరిణామమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా 9.7 కోట్ల కొత్త ఉద్యోగవకాశాలు వస్తాయని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 1625 కోట్లతో ఏసీఈ కాకినాడ హిల్స్ సిటీ, 10 వేల మందికి ఉపాధి అవకాశాలున్నాయన్నారు. విశాఖలో గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు టిల్ మాన్‌తో ఒప్పందం కుదిరిందన్నారు. గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు, విజయనగరం జిల్లాకు ఆహార శుద్ధి పరిశ్రమలు, అమరావతికి క్వాంటం వ్యాలీ, ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు, రాయలసీమకు ఎలక్ట్రానిక్స్ రెన్యుబుల్ ఎనర్జీ కంపెనీలు, కోస్తా ఆంధ్రాకు విద్యా సంస్థలు, హాస్పటళ్ళు, పర్యాటకంగా రిసార్టులు వస్తున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో వివిధ కంపెనీలు మన రాష్ట్రానికి రావడం, ఈ కంపెనీలు రాక ద్వారా మంత్రి లోకేశ్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు బొజ్జా సతీష్, నీటి సంఘం చైర్మన్ సోము సత్యనారాయణ, టౌన్ జనరల్ సెక్రటరీ కోరుప్రోలు శ్రీనువాస్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి చిన్న, నియోజకవర్గ ప్రెసిడెంట్ మూర్తి. టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సిద్ధాంతపు ప్రదీప్, అడ్డూరి శ్రీను, మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి శ్రీను, టౌన్ యువత ప్రెసిడెంట్ నల్లా శ్రీను తదితరులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించండి

## బిల్డర్లకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపు



పెనమలూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యేబోడే ప్రసాద్ వెల్లడించారు. తాడిగడప మున్సిపాలిటీ తాడిగడప గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ నుండి ఎస్టీబీఎల్ కాలనీ వరకు 1 కోటి 15 లక్షల రూపాయల ఏపీసీఆర్డీఏ నిధులతో ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, తాడిగడప గ్రామంలో మసీదు సెంటర్ నుండి ఎస్టీబీఎల్ కాలనీ వరకు ఉన్న బీటీ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు నిరంతరం ప్రయాణానికి సౌలభ్యంగా చేయగలిగానని సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ రోడ్డు ఊరి చివరి వరకు విస్తరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా అభివృద్ధి చేసిన నివాస స్థలాల లేఅవుట్లు, అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు క్రమబద్ధీ ీరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు కలిగేలా ఎల్లార్ ఎస్, బీపీఎస్ స్కీములను తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. స్కీములను ఉపయోగించుకుని, నిర్ణీత సమయంలో అనుమతులు తీసుకుంటే, తద్వారా వచ్చిన ఆదాయాన్ని కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉపయోగపడతాయని సూచించారు. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించకపోతే 100 శాతం పన్నులతో నిరంతరం పన్నులు కట్టే ఇబ్బంది వస్తుందని హెచ్చరించారు. ముందస్తు ప్రణాళికల ద్వారా, బీపీఎస్ పథకాన్ని వినియించుకోవాలని సూచించారు. బహుళ అంతస్తుల, నివాస సముదాయ నిర్మాణాల వ్యాపారులు వారి నిర్మాణాలకు అనుగుణంగా ఉండే రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని తద్వారా మీకు ప్రభుత్వానికి చెల్లించే టాక్స్ లో మినహాయింపు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు వైసీపీతో విధ్వంసం.. నేడు కూటమితో వికాసం!

## పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



పల్నాడు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ జరిగిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మీడియా సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ గత ఇదేళ్లు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక విధ్వంసం అనుకునే వారంతా కూటమి పాలనలో తాజా పరిణామాలతో వికాసం అనుకుంటున్నారన్నారు. మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లో పెట్టుబడుల ప్రవాహం మొదలయిందన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలనే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు పెట్టుబడి దారులను ఆకర్షించడంలో పూర్తిగా విజయవంతం అయ్యాయన్నారు. పరిశ్రమల స్థాపనకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెడుతుందన్నారు. విశాఖను గ్లోబల్ డిజిటల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో సీఐఐ సదస్సు కీలక పాత్ర పోషించనుందన్నారు. జగన్ రెడ్డి పాలనలో పెట్టుబడులు రాష్ట్రాన్ని పూర్తిగా వదిలి వెళ్లాయనీ, పరిశ్రమలకు వేధింపులు, అనిశ్చితి, పన్నుల హింస భరించలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, నాయకులు మద్దినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఐఐ సమ్మిట్‌తో ఏపీలో 1.25 లక్షల కోట్ల పెట్టుబడులు

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



నెల్లూరు, (చైతన్యరథం): విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్‌తో రాష్ట్రానికి అపూర్వమైన స్పందన లభించిందని, ఆంధ్ర రాష్ట్రం పరిశ్రమల వరదకు సిద్ధంగా ఉందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ పెట్టుబడిదారుల తొలి గమ్యస్థానంగా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తాజా సిఐఐ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలు ఈ విషయాన్ని మరోసారి నిరూపించాయని తెలిపారు. సమ్మిట్ లో మొత్తం 1.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు నమోదయ్యాయని, దేశ విదేశాల నుంచి 113 ప్రముఖ సంస్థలు పాల్గొని ఆసక్తి వ్యక్తపరిచాయని తెలిపారు. అందులో 27 అంతర్జాతీయ కంపెనీలు ప్రత్యేక దృష్టి సారించాయని అన్నారు. మేడిన్ ఏపీ బ్రాండ్ పై పెట్టుబడిదారుల ఆసక్తి గత సంవత్సరంతో పోలిస్తే 37% అధికమైందని అన్నారు. నెల్లూరు సహా దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాలకు రాబోయే ప్రాజెక్టుల వల్ల 18 లక్షల ఉద్యోగాలు, కొత్త పరిశ్రమలు, సప్లై చేయి విస్తరణ, ఎగుమతి అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. సంస్థలతో ప్రభుత్వం జరిపిన సమన్వయం, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు ఇవన్నీ పెట్టుబడిదారులకు ఏపీ పై మరింత విశ్వాసాన్ని కలిగించాయి అని పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన సీఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ కు పరిశ్రమల స్వర్ణయుగం ప్రారంభమయ్యే సంకేతం అని, కూతమి ప్రభుత్వం బంగారు అవకాశాలు తీసుకొచ్చింది అని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలు రాబోయే సంవత్సరంలో ఏపీని దేశంలో అగ్ర పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెట్టనున్నాయని వ్యాఖ్యానించారు.



# పరకామణి కేసులో దోషులను పట్టుకుంటాం

## భుజాలు తడుముకుంటున్న వైసీపీ నేతలు

చిత్తూరు, (చైతన్యరథం): టీటీడీ మాజీ విజిలెన్స్ ఏవిఎస్వో సతీష్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడంటూ.., వైకాపా సీనియర్ నేత, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, టిడిపి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళి మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్.. తప్పు పట్టడంతో పాటు,.. ఖండించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి సమీపంలోని కోమలి గ్రామం సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ సమీపంలో ఏవీఎస్ ఓ సతీష్ కుమార్ మరణించాడనే విషయం భూమన కరుణాకర్ రెడ్డికి ముందుగానే ఎలా తెలిసిందని ప్రశ్నించారు. టీటీడీ పరకామణి కేసు నుంచి బయటపడడానికి వైకాపా నాయకులు ఇలాంటి డ్రామాలకు తెరతీయడం.., కేసుల పక్కదారి పట్టించడానికి హత్యలు చేయించడం వారికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సతీష్ కుమార్ హత్య భూమన కరుణాకర్ రెడ్డికి ముందే తెలుసునని.., తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు, ఓ ప్రణాళిక బద్ధంగా.. సతీష్ హత్యను తాము చేయలేదు అని నమ్మించడానికి ప్రెస్ మీట్లో మాజీ టీటీడీ చైర్మన్ చేసిన ప్రయత్నం వైసీపీ కుట్ర కోణాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు.

ఏది ఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సతీష్ కుమార్ హత్యకు కారకులు ఎవరో.. ఏపీ పోలీసులు త్వరలోనే బయట పెడతారని, దోషులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరని వారిని హెచ్చరించారు.

# మంత్రి దుర్గేష్ చొరవతో రోడ్లకు మరమ్మతులు

నిడదవోలు, (చైతన్యరథం): మంత్రి కందుల దుర్గేష్ ఇచ్చిన మాట ప్రకారం వర్షాలు తగ్గిన వెంటనే నిడదవోలు నియోజకవర్గంలో రహదారి మరమ్మత్తుల పనులు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ చొరవతో వార్షిక నిర్వహణ నిధి (ఏఎంజీ) క్రింద నిడదవోలు నియోజకవర్గంలోని గోపవరం నుండి డి.ముప్పవరం మరియు డి. ముప్పవరం నుండి కానూరు వరకు గోతులుగా ఉన్న రహదారికి ప్యాచ్ వర్క్ లు చేయించారు. ఆదివారం స్వయంగా మంత్రి కందుల దుర్గేష్ ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రహదారి మరమ్మత్తుల పనితీరును స్వయంగా పరిశీలించి యాన్యువల్ మెయింటెనెన్స్ గ్రాంట్ క్రింద ఉన్న నిధులను వినియోగించి త్వరితగతిన రహదారి మరమ్మతుల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా వాహనదారులకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. గుంతలమయమైన రహదారి నుండి ఉపశమనం లభించడంతో గ్రామస్థులు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కళ్లెదుటే రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుండటంతో హర్షం వ్యక్తం చేశారు.



# ఏపీ స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ బహుమతుల ప్రదానం




విజయనగరం, నెలిమర్ల మండలం, కొండ వెలగాడలో గత మూడు రోజులుగా జరుగుతున్న 12వ యూత్ జూనియర్, సీనియర్ " ఏపీ స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025-2026 " బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ శ్రీ కర్రోతు బంగార్రావు, నెల్లిమర్ల మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ గారు, తదితర ముఖ్య నాయకులు, స్పోర్ట్స్ అధికారులు, వివిధ జిల్లా కోచ్ లు, క్రీడాకారులు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే కాపులకు ఆదరణ

## వైసీపీ హయాంలో నిలిచిపోయిన కాపు భవన్ నిర్మాణానికి మరో రూ. కోటి ప్రకటించిన మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): అసంపూర్తిగా ఉన్న కాపు భవనాన్ని పూర్తి చేస్తానని మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు.. దాని అభివృద్ధికి తన పిల్లలు కోటి రూపాయలు ఇస్తారని ఆయన ప్రకటించారు. దాంతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మరో కోటి రూపాయలు ఇప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆ చెక్కును జిల్లా కలెక్టర్కు అందజేస్తానని వివరించారు. కాపు భవన్ లో జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో సతీమణి రమాదేవితో కలిసి ఆయన పాల్గొన్నారు. మంత్రి దంపతులకు కాప్స్ రాక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాపు భవన్‌లో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శించిన మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లోనే కాపు భవన్ కు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేశామన్నారు. అప్పట్లోనే తన కుటుంబం తరపున కాపు భవనానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం కాపు భవన్ బీసీ భవనాలు నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాపు భవన చూస్తే బాదేస్తుందని నారాయణ వ్యాఖ్యానించారు. కాపు భవన్ మరమతులకు 60 లక్షలు అవుతుందని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాపు భవన్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బలిజ కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు



# సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

## బెస్తవారిపేటలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించినఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రజా సమస్యల ప్రజా వేదిక ప్రజాదర్బార్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ప్రభుత్వం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాపులంతా కలిసికట్టుగా ఉండాలి

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపు



కావలి, (చైతన్యరథం): కావలి పట్టణం వేటూరి రామిరెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన కాపుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కాపు నాయకులు ఘన స్వాగతం పలికారు. కాపు మహిళల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కాపు కమిటీ సభ్యులు,మహిళలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ..

"నిజాయితీకి మారుపేరు కాపు కులస్తులన్నారు. సాధించాలనే శక్తి, ఐక్యత కాపుల ప్రత్యేకత అని పేర్కొన్నారు. తన విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ కాపులను జీవితాంతం మరవనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "కాపు భవన నిర్మాణానికి తన వంతుగా 25 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నానని ప్రకటించారు. దీనితో సభలో ఆనందంతో హర్షధ్వానాలు మారుమోగాయి. కాపు నాయకులు, మహిళలు, యువత ఈ నిర్ణయాన్ని అభినందించారు.

"కాపు కులస్తులు కలిసి కట్టుగా ఉన్నప్పుడే అభివృద్ధి, శక్తి, సామాజిక శ్రేయస్సు సాధ్యం.మీ ఐక్యతే మీ బలం."ఇలాగే ప్రేమతో, విశ్వాసంతో వచ్చే కార్తీక వనభోజనాన్ని కాపు కులస్తులు అందరూ ఒక కుటుంబంలా కలిసి జరుపుకోవాలి"అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గారి ప్రియ శిష్యుడు మావిడాల సాయికుమార్, తన గురువు మీద ప్రేమతో ఎమ్మెల్యే గారి నూతన పాటలను ప్రత్యేకంగా ఆవిష్కరించారు...ఈ కార్యక్రమంలో కాపు పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ సదస్సు విజయం సీఎం చంద్రబాబు

## పాత్రికేయుల సమావేశంలో చిత్తూరు ప్రజాప్రతినిధుల వెల్లడి

చిత్తూరు, (చైతన్యరథం): చిత్తూరు పట్టణంలోని పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో సీఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్ రాజన్, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, డాక్టర్ కలికిరి మురళి మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్లమెంట్ పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సమ్మిట్ ఓ మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా భాగస్వామ్య సదస్సు నిలిచిందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అని అన్నారు.

# సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో విశాఖ సమ్మిట్ విజయవంతం

## మంత్రి లోకేశ్ శ్రమ మరువలేనిది : కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, (చైతన్యరథం): రెండు రోజులపాటు విశాఖ వేదికగా జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు భారీ ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని, ఇకనుంచి రాష్ట్ర దశ దిశ ఊహించనంతగా మారనున్నదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతగా శ్రమిస్తున్నారో విశాఖ సమ్మిట్ ద్వారా రుజువయ్యిందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13.25 లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, రాష్ట్రంలో ఉండే భోగోళిక వసతులు చూసి పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ఉత్సాహం చూపారని అన్నారు. సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటి, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మునిసిపల్ వంటి కీలక శాఖలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడిల హబ్ గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైనదని నాగేశ్వరరావు కొనియాడారు. మరోవైపు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు తీసుకొచ్చేలా కృషి చేశారని అన్నారు. రాయలసీమకు రెన్యువబుల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ, కోస్తాంధ్రకు క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్ట్ ఆధారిత రంగాల్లోనూ, ఐటి ఏఐ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలలో విశాఖకు అధికంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయిడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు ప్రశంసించారు. గతంలో జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి ఐటి దిగ్గజ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి అభివృద్ధి సృష్టించిన చంద్రబాబు నాయుడు గారు, ప్రస్తుతం ప్రాంతానికి ఒక ప్రధాన పరిశ్రమలు తీసుకొచ్చి మరోసారి చరిత్ర సృష్టించబోతున్నారని చెప్పారు.



విజయవాడలో సీపీఐ సీనియర్ నాయకులు రామకృష్ణ నివాసానికి వెళ్లి నూతన దంపతులైన ఆయన కుమార్తె, అల్లుడుని ఆశీర్వదించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి



సోమందేపల్లి, (చైతన్యరథం): త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. సీఎం చంద్రబాబుతోనే కాపులకు మేలు జరుగుతోందని వెల్లడించారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతదేశం గర్వించదగ్గ చక్రవర్తుల్లో శ్రీకృష్ణదేవరాయలు ఒకరన్నారు. ఒకవైపు విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరిస్తూనే మరో వైపు ప్రజారంజక పాలన సాగించారన్నారు. పాలనలో లోటుపాట్లతో పాటు ప్రజా సమస్యలు తెలుసుకోడానికి స్వయంగా శ్రీకృష్ణదేవరాయలే మారువేషంలో రాజ్యంలో పర్యటించేవారన్నారు. పెనుకొండను రాజధానిగా చేసుకుని శ్రీకృష్ణదేవరాయలు పాలించడం ఈ ప్రాంతవాసులుగా ఎంతో అదృష్టం చేసుకున్నామన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తన పాలనా కాలంలో చెరువులు నిర్మించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోరుతూ, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

**సీఎం చంద్రబాబుతోనే కాపులకు, బలిజలకు మేలు**

అన్ని రంగాల్లోనూ కాపులు, బలిజలు అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబునాయుడు అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. 2014, 19 మధ్య కాపులకు, బలిజలకు మేలు చేసేలా సీఎం చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు.

సోమందేపల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎంపీ బీకే పార్థసారథి 50 సెంట్ల స్థలం కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ స్థలానికి చట్టబద్ధత కల్పిస్తూ పట్టా మంజూరు చేశామని తెలిపారు. ఆ స్థలంలో శ్రీకృష్ణదేవరాయ భవన నిర్మాణానికి తనవంతు సాయం చేస్తానని తెలిపారు.

**త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు**

త్వరలోనే శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాల నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత 'మహా బలిజ మహానీయులు %-% మన జాతి నిర్మాతలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు నర్సింహారావు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కాపు, బలిజ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# సండే మార్కెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## సండే మార్కెట్ రోడ్డు ఎత్తు పెంచే పనులు నేటి నుంచి ప్రారంభం : మంత్రి డాక్టర్ నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులను సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సండే మార్కెట్ ప్రాంతాన్ని మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. వీధి వీధి తిరిగి రోడ్ల స్థితిని, డ్రైన్ల పరిస్థితిని తనిఖీ చేసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారుల సమస్యలను ఆరా తీశారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వర్షాలు వస్తే నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో నీళ్లు నిలబడుతున్నాయన్న సమస్య ఉందన్నారు. దీంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇక్కడ డ్రైన్స్ మూసుకు పోవటమే ప్రధాన కారణమని స్థానిక టీడీపీ నేతలు తన దృష్టికి తెచ్చారన్నారు. అందుకే పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం డ్రైన్లపై ఆక్రమణల వల్లే ఇబ్బందికర పరిస్థితి ఉందని గుర్తించామని చెప్పారు. ఉయ్యాల, రామిరెడ్డి, మల్లప్ప, గచ్చు కెనాల్స్ బ్రాంచ్ కాలువలను వెడల్పు చేయాలన్నారు. ఇందుకోసం కాలువలపై ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కాలవల వద్ద ఆక్రమణదారులు సహకరించాలని సూచించారు. ఆక్రమణదారుల్లో పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టమని మంత్రి భరోసా ఇచ్చారు. అలా ఆక్రమణదారులు సహకరించకుంటే రానున్న రోజుల్లో నెల్లూరు సిటీకి ముంపు ప్రమాదం తప్పదన్నారు. సమస్య శాశ్వతపరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులు సోమవారం నుంచే ప్రారంభిస్తామన్నారు. సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం వద్ద ఉన్న డ్రైన్ల మరమ్మత్తులు కూడా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిలిపేసిందని మండిపడ్డారు. రూ.165 కోట్లతో తిరిగి వాటిని ప్రారంభించామన్నారు. నెల్లూరును దోమలరహిత నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ ,44 డివిజన్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, 46వ డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్ర..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గూడూరులో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

గూడూరు, (చైతన్యరథం): సెంట్రల్ లైటింగ్ ప్రారంభం పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఒక్క అభివృద్ధి పని మునిసిపాలిటీ పరిధిలో జరిగింది లేదన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన 17 నెలలో మునిసిపాలిటీ పరిధిలో దాదాపుగా 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గూడూరు చెరువు అభివృద్ధి కోసం 4 కోట్ల 80 లక్షలు మంజూరు చేయాలని కోరామన్నారు. వారు వెంటనే స్పందించి చెరువు సుందరికరణకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారన్నారు. నేలటూరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు.



# చేనేత కార్మికులకు పరికరాల పంపిణీ

హిందూపురం, (చైతన్యరథం): హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో మొదట విడత మంజూరైన చేనేత మగ్గాల, పరికరాలు చెక్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ ద్వారా మంజూరు అయిన పరికరాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రేఖారాణి, జిల్లా అధ్యక్షుడు అంజినప్ప కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాలసముద్రం టీడీపీ అధ్యక్షుడిగా శివ

## ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

గంగాధరనెల్లూరు, (చైతన్యరథం): పాల సముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా తాలూరు శివ ను ఎన్నుకోవడం జరిగినది ఆదివారం పెనుమూరు మార్కెట్ యార్డ్ నందు జరిగిన కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ శివ చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్షుడుగా తనను ఎన్నుకున్నందుకు మండలంలోని ప్రజలకు టిడిపి కార్యకర్తలకు ఎమ్మెల్యే థామస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.



**హిందూపురంలోని కురబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యుడు బీకే పార్థసారధి**




**హిందూపురం ఆర్టీసీ డిపోలో సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన వైద్యశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్లమెంట్ సభ్యులకు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.**

# పేలుడుకు ముందు 10 రోజులు అద్దె ఇంట్లో..




ఢిల్లీ కారు బాంబు పేలుడుతో అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాది ఉమర్ మొహమ్మద్ గురించి పోలీసుల దర్యాప్తులో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. దాడికి ముందు పది రోజుల పాటు నిందితుడు ఉమర్ హర్యా నాలోని నూహ్ జిల్లాలో ఓ అద్దె ఇంట్లో ఉన్నట్టు బయట పడింది. పేలుడు పదార్థాలు ఉన్న కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిన ఉమర్ ఈ దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటనలో అతడు కూడా మృతి చెందాడు. అయితే, దాడికి మునుపు అతడు ఎక్కడెక్కడ సంచరించాడనేది తెలుసుకునేం దుకు పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. దాడి ముందు పది రోజుల పాటు అతడు హర్యానాలోని నూహ్ జిల్లాలో ఉన్నట్టు గుర్తించారు. స్థానికంగా ఓ కాలనీలో అద్దె ఇంట్లో ఉన్నాడు. ఘటన జరిగిన రోజున అతడు దాడి కోసం రెడీ చేసుకున్న కారులో నూహ్ నుంచి బయలుదేరాడు. అక్కడి ఓ డయాగ్నోస్టిక్ సెంటర్ సీసీటీవీ కెమెరాల్లో మొహమ్మద్ కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లడం రికార్డయ్యింది. ఆ రోజు ఏ సమయంలో అతడు ఇంటి నుంచి బయలుదేరాడనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. ఏ రూట్‌లో పయనించాడనేది కూడా ఇంకా తెలియాల్సి ఉంది. అతడు ఉంటున్న అద్దె ఇల్లు ఢిల్లీ–అల్వార్ రోడ్డులో ఉంది. అల్ ఫలాలా యూనివర్సిటీలో షోయెబ్ అనే వ్యక్తి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. అతడి బంధువు ఇంట్లోనే ఉమర్ అద్దెకు ఉన్నాడు. పేలుడుకు ముందు అతడు నూహ్ జిల్లాలోనే ఉన్నట్టు సీసీటీవీ కెమెరా ఫుటేజీలో స్పష్టమైంది. ఫిరోజ్‌పూర్ ఝిరా? వద్ద అతడు రోడ్డు దాటుతున్నప్పుడు, ఓ ఏటీఎమ్ వద్ద డబ్బు విత్‌డ్రా చేస్తున్న ప్పుడు అతడు సీసీ కెమెరా కంటికి చిక్కాడు. అల్ ఫలాహ్ యూనివర్సిటీలో ఉమర్ సహోద్యోగులు షహీన్ సయీద్, ముజమ్మిల్ షకీల్, అదిల్ రథార్‌లను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఎన్‌సీఆర్ ప్రాంతమంతటా పేలుళ్లు జరిపేం దుకు వారు కుట్ర పన్నారా అనేది తెలుసుకునేందుకు ప్రయ త్నిస్తున్నారు. నిందితులు ఉంటున్న ఇళ్ల నుంచి పోలీసులు ఇప్పటివరకూ 3 వేల కిలోల బాంబు తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో, దేశవ్యాప్తంగా భారీ కుట్రకు నిందితులు ప్లాన్ చేసే ఉంటారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ**

ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఉమర్ ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అనేషించినట్లు ఓ అధికారి తెలిపా రు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల విచారణలో ఈ విషయం వెల్లడైనట్లు తెలిపారు. తనను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ప్రయత్నించాడు..ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో కార్యరూపం దాల్చలేదని పోలీసుల అదుపులో ఉన్న జాసిర్ అలియాస్ డానిష్ తెలిపాడు.

**మరో వైద్యురాలి అరెస్ట్**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడు ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత భద్రతా బలగాలు దేశ వ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వైట్ కాలర్ టెర్రరిజంపైనే దృష్టి సారించాయి. జమ్మూ కాశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న హర్యా నాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపు లోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ అనే ఉగ్ర సంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు డాక్టర్లను ఇటీవల అరెస్టు చేసిన సం గతి తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ప్రియాంక శర్మకు పరిచయం ఉన్న ట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం జమ్ముకాశ్మీర్ అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న హాస్టల్ పై దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును స్వాధీనం చేసుకున్న పోలీసులు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. కాగా ఉగ్ర నెట్‌వర్క్‌తో సంబంధమున్న మరో 15 మంది వైద్యుల కోసం గాలిస్తున్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టుల మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఆదివారం జరిగి న ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. తుమ్మలపాడ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందిందన్నారు. దాంతో స్థానిక పోలీసుల తో పాటు భద్రతా బలగాలు.. ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయని వివరించారు. ఈ విషయాన్ని మావోయిస్టులు గమనించి.. కూంబింగ్ నిర్వహిస్తున్న వీరిపై కాల్పులకు తెగబడ్డారన్నారు. దాంతో భద్రతా బలగాలతో పాటు పోలీసులు ఎదురు కాల్పులకు దిగారని.. దీంతో ఇరువైపులా హోరాహోరీగా కాల్పులు జరిగాయని వివరించారు. అనంతరం మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయని తెలిపారు. దాంతో ఆ ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అలాగే ఆయుధాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పలువురు మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. ఇక మృతిచెందిన మావోయి స్టులపై రూ.15 లక్షల రివార్డు ఉందని తెలిపారు. 2026, మార్చి 30వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిం చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. దీంతో భారీగా మావోయిస్టులు మృతిచెందారు. అలాగే పలువు రు మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఆ జాబితాలో అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాలు, కిషన్ జీ భార్య తదితరులు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయి.. ప్రభుత్వానికి ఆయుధాలు అందజేశారు. అలాగే చత్తీస్‌గఢ్ సీఎం ఎదుట ఆశన్న తోపాటు వందలాది మంది మావోయిస్టులు లొంగిపోయారు. మరోవైపు మరికొంత మంది మావోయిస్టులు లొంగిపోకుండా.. ప్రభుత్వంతో యుద్ధం చేస్తు న్నారు. ఆ క్రమంలో తాజాగా సుక్మా జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగి.. ముగ్గురు మావోయిస్టులు మరణించారు. మావోయిస్టు లు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి పోవాలంటూ ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

## 20న ప్రమాణస్వీకారం..ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి!



పాట్నా: బీహార్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించింది. ఈ నెల 20న కొత్త ప్రభుత్వ ఏర్పాటు ఉంటుందని ఎన్డీయే వర్గాల సమాచారం. కేబినెట్ కూర్పు కోసం ఒక ఫార్ములాను రూపొందించే పనిలో ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ప్రకారం కూటమిలోని ప్రతి పార్టీకి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున నితీష్ కేబినెట్‌లో చోటు కల్పించనున్నట్టు సమాచా రం. కేంద్రం హోం మంత్రి అమిత్‌తో జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్‌కుమార్ సహా ఎన్డీయే కూటమి సీనియర్ నేతలు శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కేబినెట్ కూర్పునకు సంబంధించిన ఫార్ములాపై చర్చించిన ట్టు తెలుస్తోంది. ఎన్డీయే ప్రతిపాదించినట్టు చెబుతు న్న ఫార్ములా ప్రకారం, బీజేపీకి కేబినెట్‌లో సింహ భాగం వాటా దక్కనుంది. 15 నుంచి 16 మంత్రి పదవులు లభించే అవకాశం ఉంది. జేడీయూకు 14 మంత్రి పదవుల వరకూ దక్కవచ్చు. చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (రామ్ విలాస్)కి 3 మంత్రి పదవులు, జితిన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హెచ్‌ఏఎం (సెక్యుల ర్)కు ఒకటి, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్‌ఎల్ ఎంకు ఒక మంత్రి పదవి దక్కే వీలుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే మూడింట రెండు వంతు ల మెజారిటీ సాధించింది. 243 అసెంబ్లీ స్థానాల్లో 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 89 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా అవతరిం చింది. జేడీయూ 85 సీట్లతో ఆ తర్వాత స్థానంలో ఉంది. ఎల్జేపీ–ఆర్వీ 19 సీట్లు, హెఏఎం(ఎస్) 5, ఆర్‌ఎల్‌ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

కాగా, కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం తేదీని ఇంకా ప్రకటించనప్పటికీ సాధ్యమైనంత త్వరలోనే ఉండవచ్చని తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎవరనేది కూడా లాంఛనంగా ప్రకటించాల్సి ఉంది. అయితే పాశ్వాన్, మాంఝీ వంటి నేతలు నితీష్‌కు మద్దతు గా నిలుస్తున్నారు. సీఎం పదవిలో నితీష్ కొనసాగు తారని చెబుతున్నారు. కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు హాజరుకానున్నారు. కొత్త ప్రభు త్వ ఏర్పాటులో భాగంగా సోమవారం నితీష్ మంత్రి వర్గం సమావేశమై త్వరలో గడువు తీరనున్న అసెం బ్లీని రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకుంటుంది. అనంతరం నితీష్ తన రాజీనామాను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు సమర్పిస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్..యాక్టివేట్ ఇలా..

**రూ.3000 టోల్ పాస్‌తో 200 ట్రిప్పులు జాతీయ రహదారులపై ప్రయాణం చేసే అవకాశం**




భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. వాణిజ్యేతర వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను అందుబాటులోకి తెచ్చింది. జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు గానూ రూ.3000 వార్షిక టోల్‌పాస్ ద్వారా కేంద్రం ఈ విధానాన్ని రూపొందించింది. ఫలితంగా.. ఇక టోల్ చెల్లింపులకు ఫాస్టాగ్ కార్డులను పదే పదే రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసర ముండదు. ఇలా ఒకసారి రూ.3000 చెల్లించడం ద్వారా.. ఏడాది పాటు లేదా 200 ట్రిప్పులు(ఏది ముందయితే అది) జాతీయ రహదారులపై ప్రయా ణించవచ్చు. ఒకవేళ ఏడాది కాలంలో 200 ట్రిప్పు లు పూర్తయితే.. మరలా రీఛార్జ్ ద్వారా ఈ ప్లాన్‌ను పొందవచ్చు. ఇలా ఏడాదిలో ఎన్నిసార్లయినా చేసుకోవచ్చు. కానీ ఈ నూతన విధానం కార్లు, జీపు లు, వ్యాన్‌లు వంటి వ్యక్తిగత ప్రైవేట్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. అయితే.. ఇప్పటికే ఫాస్టాగ్ ఉన్నవారు మళ్లీ కొత్తగా దీన్ని తీసుకోవాల్సిన అవస రం లేదు. పాత ఫాస్టాగ్‌తోనే ఈ ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

**ఎలా యాక్టివేట్ చేసుకోవాలంటే?**

రాజ్‌మార్గ్(Rajmargyatra) యాత్ర అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం లేదా NHAI, రవాణా మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌ను ఫాలో అవ్వాలి. మొబైల్ నంబర్, వెహికల్ నంబర్, ఫాస్టాగ్ వివరాలు ఎంటర్ చేసి లాగిన్ కావాలి. పేమెంట్ గేట్‌వే ద్వారా రూ.3000 చెల్లించాలి. ఆ తర్వాత దాదాపు రెండు గంటల్లో పాస్ యాక్టివేట్ అయిపోతుంది.

## 21వ శతాబ్దంలో జన్మించి ఎమ్మెల్యే అయిన తొలి వ్యక్తి



పాట్నా: జానపద గాయని మైథిలీ ఠాకూర్ బీహార్ ఎన్నికల్లో అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున బరిలోకి దిగిన మైథిలీ ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల ఓట్ల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించారు. బీజేపీ ఇక్కడ గెలవడం ఇదే తొలిసారి. 25 ఏళ్ల అతి పిన్న వయస్కురాలిగా మైథిలి రికార్డ్ సృష్టిం చారు. ఆమె ఖాతాలో మరో రికార్డు కూడా ఉంది. భారత్‌లో 21వ శతాబ్దంలో జన్మించి ఎమ్మెల్యే అయిన తొలి వ్యక్తిగా మైథిలీ నిలిచారు. మైథిలీ జూలై 25, 2000న జన్మించారు. ఇప్పటివరకు మన దేశంలో ఉన్న ఎమ్మెల్యేలందరూ 19, 20వ శతాబ్దాలలో జన్మించిన వారే. అంటే 2000 సంవత్సరానికి ముందు జన్మించినవారే.

# వదలను.. వెనక్కి తగ్గను!

## - బీబీసీపై రూ.44 వేల కోట్ల దావాపై ట్రంప్



అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తాను చేసిన ప్రసంగాన్ని మార్చి ప్రసారం చేయడంపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. బీబీసీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తనకు బిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. బహిరంగంగా క్షమాపణ చెప్పినప్పటికీ బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌పై చర్యల విషయంలో వెనక్కి తగ్గకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించుకున్నారు. ట్రంప్‌పై ప్రసారం చేసిన వార్త గురించి బీబీసీ వివరం వ్యక్తం చేసింది. ట్రంప్‌నకు బహిరంగంగా క్షమాపణ చెబుతూ వైట్‌హౌస్‌కు లేఖ రాసింది. అయితే బిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించడానికి నిరాకరించింది. దీంతో ట్రంప్ పరవు నష్టం దావా వేయాలని నిర్ణయించుకున్నారు. 'నా నోటినుంచి రాని మాటలను వారు తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేశారు. అది ఎడిటింగ్ లోపమని చెబుతూ క్షమాపణలు అడిగారు. కానీ, నష్టపరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. వచ్చేవారంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడతా. తర్వాత బీబీసీపై 100 కోట్ల డాలర్ల నుంచి 500 కోట్ల డాలర్ల వరకు దావా వేస్తా' అని ట్రంప్ తెలిపారు. జనవరి 6, 2021న తాను చేసిన ప్రసంగాన్ని తప్పుదారి పట్టించే విధంగా ఎడిట్ చేసి ప్రసారం చేసినందుకు బీబీసీపై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. సదరు ఎడిటింగ్‌పై బీబీసీ సంస్థ చింతిస్తున్నట్టు చైర్మన్ సమీర్ షా వైట్‌హౌస్‌కు లేఖ సైతం పంపారు. ఇప్పటికే ఈ వివాదానికి బాధ్యత వహిస్తూ బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ ఛీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేశారు. కాగా, ట్రంప్ డిమాండ్ చేసిన ఒక బిలియన్ డాలర్ నష్టపరిహారాన్ని మాత్రం చెల్లించేందుకు బీబీసీ నిరాకరించింది.

# దిగివచ్చిన ట్రంప్

- **పలు వస్తువులపై సుంకాలు తగ్గింపు..**
- **అమెరికాలో ధరలు పెరుగుదలే కారణం**




సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్.. పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్ పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇటీవల జరిగిన అర్ధ సంవత్సర ఎన్నికలలో అమెరికన్లు ఆర్థిక ఆందోళనలను తమ ప్రధాన సమస్యగా పేర్కొన్నారు  తాజాగా న్యూజెర్సీ, వర్జీనియాలో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ పార్టీ ఓడిపోయి డెమొక్రాట్లు విజయం సాధించారు. ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగలడంతో ట్రంప్ దిగివచ్చారు. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్లరసం వంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు. అయితే గొడ్డు మాంసం ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల్లో తమ ప్రతాపం చూపించారు. అమెరికాకు భారీగా బ్రెజిల్‌నుంచి గొడ్డు మాంసం ఎగుమతి అవుతుంది. బ్రెజిల్‌పై కూడా ట్రంప్ భారీ సుంకాలు విధించారు. దీంతో గొడ్డు మాంసం ధర భారీగా పెరిగింది. వినియోగదారులనుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ట్రంప్ దిగి వచ్చారు. గొడ్డు మాంసంతోపాటు పలు ఆహార ఉత్పత్తులు, ఎరువులపై సుంకాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# గ్రీన్ కార్డుకూ చెక్?

**అమెరికా నిషేధిత జాబితాలోని దేశాలకు త్వరలో కొత్త రూల్స్?**




అమెరికా నిషేధిత జాబితాలోని 12 దేశాలవారు అమెరికాకు రాకుండా నిషేధం విధించిన అమెరికా సర్కారు.. మరిన్ని ఆంక్షలకూ సిద్ధమవుతోంది. నిషేధానికి ముందే అమెరికాకు వచ్చిన ఆయా దేశాలవారికి గ్రీన్ కార్డులు, ఇతర అనుమతుల జారీని మరింత కఠినతరం చేసేందుకు కొత్త నిబంధనలపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అఫ్గానిస్తాన్, ఛాడ్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వెటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లిబియా, మయన్మార్, సోమాలియా, సుడాన్, యెమన్ దేశాల ప్రజలు అమెరికాకు రాకుండా జూన్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిషేధం విధించడం తెలిసిందే. ఇక బురుండీ, క్యూబా, లావోస్, సియెరా లియోన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనిజువేలా దేశాలపై పాక్షిక ఆంక్షలు విధించారు. ఆయా దేశాలవారికి గ్రీన్ కార్డుతో పాటు కొన్నిరకాల ఇతర వీసాలు జారీ చేయొద్దని ఆదేశాలు జారీ చేశారు. నిషేధిత దేశాల్లో పాస్‌పోర్టు, ఇతర డాక్యుమెంట్స్ విశ్వసనీయత సందేహాస్పదంగా ఉందంటూ ఈ ఆంక్షలు విధించింది. అయితే, కొన్ని మినహాయింపులు కూడా ప్రకటించింది. అప్పటికే వీసాలతో అమెరికాలో ఉంటున్న నిషేధిత దేశాల వారికి, గ్రీన్‌కార్డు ఉన్నవారికి, ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు రానున్న క్రీడాకారులకు నిషేధం వర్తించదని పేర్కొంది. వలసలను మరింత తగ్గించే క్రమంలో తాజాగా ట్రంప్ సర్కారు నిషేధిత దేశాల ప్రజలపై దృష్టి సారించింది. ఇప్పటికే అమెరికాలో ఉంటున్న ఆయా దేశాల జనాలకు గ్రీన్ కార్డులు, ఇతర వీసా సంబంధిత అనుమతులు జారీపై మరిన్ని పరిమితులు విధించేందుకు సిద్ధమైంది. వీసా జారీ విషయంలో ఆయా దేశాల్లోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయాలని ట్రంప్ సర్కారు యోచిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే ఈ విధానంపై విమర్శలు మొదలయ్యాయి. చట్టబద్ధంగా దేశంలోకి వచ్చిన వారిని కూడా చిక్కుల్లోకి నెట్టేలా తాజా నిబంధనలున్నాయని నిపుణులు విమర్శిస్తున్నారు.



# మెక్సికోలో జెన్-జెడ్ ఫైర్!

పెరుగుతున్న నేరాలు, అవినీతికి వ్యతిరేకంగా మెక్సికోలో జెన్–జెడ్ చేపట్టిన నిరసనలు.. హింసాత్మకంగా మారాయి. దేశ అధ్యక్షురాలు క్లాడియా షిన్బామ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. పెద్దఎత్తున యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. నేరాలు, హింసను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అధ్యక్ష భవనమైన నేషనల్ ప్యాలెస్‌లోకి దూసుకెళ్లేందుకు ఆందోళనకారులు యత్నించారు. ప్యాలెస్ చుట్టూవున్న ఇనుప కంచెలను ధ్వంసం చేశారు. దీంతో నిరసనకారులు, పోలీసులు మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది.



# ఫిలిప్పీన్స్‌కు డ్రాగన్ కౌంటర్

**- 'బాంబర్ ఫార్మేషన్ పెట్రోలింగ్' నిర్వహించిన చైనా**

దక్షిణ చైనా సముద్రంలో అమెరికా, జపాన్‌తో కలిసి ఫిలిప్పీన్స్ ఇటీవల రెండు రోజులపాటు నౌకాదళ విన్యాసాలు చేపట్టిన సంగతి తెలిసిందే. దీనికి చైనా ప్రతిస్పందన చర్యలు చేపట్టింది. రెచ్చగొట్టే, ఉద్రిక్తతలుపెంచే చర్యలు మానుకోవాలని ఫిలిప్పీన్స్‌కు చైనా హితవు పలికింది. ఇదే సమయంలో ఫిలిప్పీన్స్‌కు హెచ్చరికలు చేస్తూ వివాదాస్పద ప్రాంతంలో తొలిసారిగా యుద్ధ విమానాలతో 'బాంబర్ ఫార్మేషన్ పెట్రోలింగ్' నిర్వహించింది. దక్షిణ చైనా సముద్రం అంతా తమదేనని వాదిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు.. అమెరికా, జపాన్‌తో కలిసి ఫిలిప్పీన్స్ సంయుక్తంగా నౌకాదళ విన్యాసాలు నిర్వహించింది. దీంతో ప్రతి చర్యలకు దిగిన చైనా.. అదే ప్రాంతంలో బాంబర్ ఫార్మేషన్ పెట్రోలింగ్ చేపట్టింది. ఈ విషయాన్ని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దక్షిణ విభాగ కమాండ్ ధ్రువీకరించింది. బయటి శక్తులతో కుమ్మక్కై ఫిలిప్పీన్స్ ఉమ్మడి గస్తీ నిర్వహిస్తోందని, ఇది ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందని డ్రాగన్ వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే రెచ్చగొట్టే, ఉద్రిక్తతలను ఆపాలని హెచ్చరిస్తున్నట్టు పేర్కొంది..

# స్పిన్ ఉచ్చులో భారత్ చిత్తు

**సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం • 124 లక్ష్య ఛేదనలో 93 పరుగులకే కుప్పకూలిన టీమిండియా**



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టు ఫలితం కేవలం రెండున్నర రోజుల్లోనే తేలిపోయింది. ఈ మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఘోర పరభావాన్ని మూటకట్టుకుంది. పిచ్ పూర్తిగా బౌలర్లకు సహకరించడంతో భారత బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. టీమిండియా 93 పరుగులకే పరిమితమైంది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో బవుమా బృందం 1-0తో ఆధిక్యంలోకి వెళ్లగా.. గువాహటి వేదికగా ఈ నెల 22న ప్రారంభమయ్యే రెండో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితిలో భారత్ నిలిచింది.

రెండో ఇన్నింగ్స్‌లో 93/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆదివారం ఆటను ప్రారంభించిన సఫారీల జట్టు 53.5 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. భారత్ ముందు 124 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కెప్టెన్ బవుమా (55 నాటౌట్, 136 బంతుల్లో, 4 ఫోర్లు) ఒంటరి పోరాటం చేసి, టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రికెల్టన్ (11), మార్క్రమ్ (4), వియాన్ ముల్డర్ (11), టోనీ డి జోర్జి (2), ట్రిస్టాన్ స్టబ్స్ (5), కైల్ వేరీన్ (9) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. కోర్బిన్ బోష్ (25) ఫర్వాలేదనిపించాడు. టీమ్ ఇండియా బౌలర్లలో రవీంద్ర జడేజా (4) సత్తా చాటాడు. కుల్దీప్, సిరాజ్ చెరో రెండు, బుమ్రా, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీసుకున్నారు.

లక్ష్య ఛేదనలో టీమిండియా బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక భారత్ బ్యాటర్లు చతికిల పడ్డారు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (0), కేఎల్ రాహుల్ (1) పూర్తిగా విఫలమయ్యారు. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ 92 బంతులు ఎదుర్కొని 31 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో అతడి పరుగులే టాప్ స్కోర్ కావడం గమనార్హం. అక్షర్ పటేల్ 26, జడేజా 18 పరుగులు చేశారు. మిగిలిన వారు తక్కువ పరుగులకే పెవిలియన్ చేరారు. బౌలర్లు బుమ్రా, సిరాజ్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. తొలి ఇన్నింగ్స్‌లో మెడ నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్‌కు రాలేదు.

సౌతాఫ్రికా బౌలర్లు సైమన్ హర్మర్ (4/21), మార్కో యాన్సెన్ (2/15), కేశవ్ మహరాజ్ (2/37) టీమిండియా పతనాన్ని శాసించారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా జట్టు 55 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే.

రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఎనిమిది వికెట్లు పడగొట్టిన సౌతాఫ్రికా స్పిన్నర్ హర్మర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నిలిచాడు. సౌతాఫ్రికా 15 ఏళ్ల తర్వాత భారత్‌లో టెస్టు మ్యాచ్ గెలవడం విశేషం.

**ఇదేం పిచ్..**

ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. తొలి రోజు మొదటి సెషన్ నుంచే పిచ్‌పై బౌన్స్ కనిపించింది. ఆ తర్వాత రెండో రోజు ఆటలో పిచ్‌పై పగుళ్లు ఏర్పడి, స్పిన్నర్లకు అనుకూలంగా మారింది. రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ నాలుగు వికెట్లతో టీమిండియా పతనాన్ని శాసించాడు. అతడితో పాటు కేశవ్ మహారాజ్ రెండు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు సఫారీల రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా స్పిన్నర్ రవీంద్ర జడేజా సైతం నాలుగు వికెట్లు సాధించాడు. ఈ మొదటి టెస్టులో నాలుగు ఇన్నింగ్సుల్లో కలిపి 594 పరుగులు మాత్రమే నమోదయ్యాయి అంటే పిచ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఈ తొలి టెస్టు మ్యాచ్‌లో ఇరు జట్లలో ఏ ఒక్కటి కూడా రెండు వందల పరుగుల మార్క్ దాటలేదు. బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో పలువురు మాజీలు ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై విమర్శలు గుప్పించారు. ఇటువంటి పిచ్‌ల వల్ల టెస్ట్ క్రికెట్ అంతరించిపోతుందని పలువురు మండిపడ్డారు. ఐసీసీ నుంచి సైతం నాసిరకం (పూర్) రేటింగ్, డీ మెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదముందని అంటున్నారు.

**గంభీర్ సూచనల మేరకే..**

కాగా ఈ పిచ్‌ను భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచన మేరకే ఈడెన్ గార్డెన్స్ క్యూరేటర్ తాయారు చేశాడు. దీంతో గంభీర్‌పై కూడా విమర్శల వర్షం కురుస్తోంది. సోషల్ మీడియాలో గంభీర్‌ను నెటిజన్లు విపరీతంగా ట్రోల్ చేశారు.

**క్యూరేటర్‌కి గంగూలీ మద్దతు**

కోల్‌కతా టెస్టులో పరుగులు చేయడానికి బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన పిచ్‌పై సర్వత్రా విమర్శలు రావటంతో.. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, భారత జట్టు మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. ఈ విషయంలో అతడు క్యురేటర్ సుజన్ ముఖర్జీకి మద్దతుగా నిలిచాడు. టీమిండియా మేనేజ్మెంట్ కోరిక మేరకే పిచ్‌ను రూపొందించినట్లు వివరించాడు. భారత శిబిరం ఎలాంటి పిచ్‌ను కోరుకుందో అలాంటిదే రూపొందించామని తెలిపాడు. పిచ్‌పై మ్యాచ్‌కు ముందు నాలుగు రోజులుగా నీళ్లు జల్లలేదని, అందుకే అది ఇలా స్పందించిదని, ఈ విషయంలో క్యురేటర్ ముఖర్జీని తప్పుపట్టలేమని స్పష్టం చేశాడు.

**బ్యాటర్లే కొంప ముంచారు: గంభీర్**

ఇక ఈ ఘోర ఓటమిపై మ్యాచ్ అనంతరం గంభీర్ స్పందించాడు. తామే ఇటువంటి పిచ్‌ను కోరుకున్నట్లు గంభీర్ ధ్రువీకరించాడు. క్యూరేటర్.. మేము అడిగిన పిచ్‌ను తయారు చేసి ఇచ్చారు. అయితే ఈ వికెట్‌పై మేము మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన చేయలేకపోయాము. అందుకే ఓడిపోయాము. ఇది మరీ బ్యాటింగుకు కష్టతరమైన వికెట్ కాదు. ఇటువంటి పిచ్‌లు బ్యాటర్ల టెక్నిక్, సహనాన్ని పరీక్షిస్తాయి. మంచి డిఫెన్స్ టెక్నిక్ ఉంటే, ఇలాంటి వికెట్‌పై కూడా పరుగులు సాధించవచ్చు అని పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ పేర్కొన్నాడు.

**ఒత్తిడిలో చిత్తయ్యాం: పంత్**

మరోవైపు తొలి టెస్టు ఓటమి నేపథ్యంలో భారత జట్టు తాత్కాలిక కెప్టెన్ రిషభ్ పంత్ స్పందించాడు. ఒత్తిడిలో తాము చిత్తయ్యామని పేర్కొన్నాడు. ఇంకాస్త మెరుగ్గా ఆడి ఉంటే టార్గెట్ ను ఛేదించే వాళ్లమని తమ వైఫల్యాన్ని పంత్ అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం మీడియాతో రిషభ్ పంత్ మాట్లాడుతూ... '124 పరుగుల లక్ష్యాన్ని మేము ఛేదించి ఉండాల్సింది. టార్గెట్ చిన్నదే అయినా... రెండో ఇన్నింగ్స్‌లో మాపై ఒత్తిడి బాగా పెరిగింది. దాన్ని మేము అధిగమించ లేకపోయాము. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా, కోర్బిన్ బోష్.. అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వారిద్దరూ.. చక్కటి భాగస్వామ్యంతో మ్యాచ్‌ను వారి వైపునకు తిప్పుకున్నారు. అయితే, మేము మాత్రం బ్యాటింగ్‌లో విఫలమయ్యాము. ఈ మ్యాచ్ ఫలితాన్ని విశ్లేషించిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటాం. తిరిగి పుంజుకుంటామనే నమ్మకం ఉందని పంత్ వెల్లడించాడు. మెడనొప్పి వల్ల తొలి ఇన్నింగ్స్ మధ్యలోనే నిష్క్రమించిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. అతడి స్థానంలో వైస్ కెప్టెన్ పంత్.. తాత్కాలిక సారథిగా వ్యవహరించాడు.

**సౌతాఫ్రికా-ఏతో రెండో అనధికార వన్డేలో..**

## భారత్-ఏ ఘన విజయం

**- రుత్‌రాజ్ హాఫ్ సెంచరీ**

**- 2-0తో సిరీస్ కైవసం**



రాజ్‌కోట్ వేదికగా సౌతాఫ్రికా-ఏతో ఆదివారం జరిగిన రెండో అనధికార వన్డే మ్యాచ్‌లో భారత్-ఏ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్-ఏ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్ ను ఒక మ్యాచ్ మిగిలుండగానే 2-0తో భారత్-ఏ కైవసం చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా-ఏ 30.3 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. ఈ లక్ష్యాన్ని భారత్-ఏ 27.5 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయి ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రుతురాజ్ గైక్వాడ్ (68 నాటౌట్, 83 బంతుల్లో 9 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. అభిషేక్ శర్మ (32, 22 బంతుల్లో 6 ఫోర్లు), తిలక్ వర్మ (29 నాటౌట్, 62 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా-ఏ జట్టు.. నిప్పులు చెరిగిన భారత బౌలర్ల ధాటికి 30.3 ఓవర్లలో కేవలం 132 పరుగులకే కుప్పకూలింది. యువ ఆల్ రౌండర్ నిశాంత్ సింధు అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచాడు. సింధు తన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. 7 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు హర్షిత్ రాణా మూడు, ప్రసిద్ధ కృష్ణ రెండు వికెట్లు సాధించారు.

సౌతాఫ్రికా బ్యాటర్లలో రివాల్డో మూన్సామి (33) టాప్ స్కోరర్‌గా నిలవగా.. డెలానో పోట్గీటర్ (23), దయాన్ ఫారెస్టర్ (22), లువాన్-డ్రే ప్రిటోరియస్ (21) రాణించారు. మొత్తం ఐదుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. కాగా తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా-ఏ జట్టును 4 వికెట్ల తేడాతో భారత్ చిత్తు చేసింది.

**డబ్ల్యూటీసీ పాయింట్లలో**

## నాలుగో స్థానానికి దిగజారిన భారత్

రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్లో టీమిండియాకు పరాభావం ఎదురైంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన సౌతాఫ్రికా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల లో ఐదో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకింది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడిన సఫారీలు రెండింట గెలిచి ఒక దాంట్లో ఓడిపోయారు. ప్రస్తుతం ఆ జట్టు విజయాల శాతం (66.67)గా ఉంది. ఇక, ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో ఓటమి చవిచూసిన టీమిండియా మూడో స్థానం నుంచి నాలుగో ప్లేస్ (విజయాల శాతం 54.17)కు పడిపోయింది. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ ఎనిమిది మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 3 ఓటములు, ఒక మ్యాచ్ డ్రాగా ముగించింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా (100.00 శాతం) అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెండు మ్యాచ్లో ఒక విజయం, ఒక డ్రాతో ఉన్న శ్రీలంక (66.67) మూడో స్థానంలో ఉంది. పాకిస్తాన్ (50.00), ఇంగ్లాండ్ (43.33), బంగ్లాదేశ్ (16.67) వరుసగా ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో ఉన్నాయి. ఆడిన ఐదు మ్యాచ్ ఓడిపోయిన వెస్టిండీస్ ఎనిమిదో ప్లేస్‌లో ఉంది. న్యూజిలాండ్ ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.



## నిద్రలేమి వల్లే..

ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మొదటి టెస్టులో రెండో రోజు.. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. మెడ నొప్పితో ఇబ్బంది పడ్డాడు. సైమన్ హార్మర్ బౌలింగ్లో (35వ ఓవర్లో) అతడు స్వీప్ షాట్ ఆడాడు. ఆ సమయంలో అతడి మెడ కండరం పట్టేయడంతో నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియో వచ్చి పరీక్షించాడు. బ్యాటింగ్ కొనసాగించలేకపోవడంతో మైదానాన్ని వీడాడు. తిరిగి అతడు రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్‌కు రాలేదు. అతడు మొత్తంగా మూడు బంతులే ఎదుర్కొన్నాడు.

గిల్ పరిస్థితిపై బీసీసీఐ అప్డేట్ ఇచ్చింది. గాయపడిన తర్వాత గిల్‌ను ముందు జాగ్రత్త చర్యగా శనివారమే ఆసుపత్రికి తరలించారు. అతడిని ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. పని భారంత వల్ల గిల్ గాయానికి గురికాలేదని.. నిద్రలేమి వల్ల కండరం పట్టేసిందని టీమ్ ఇండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు.

# త్రీడీ ఫార్మాట్‌లోనూ అఖండ-2



సినీ అభిమానులకు 'అఖండ 2' చిత్ర బృందం ఆసక్తికర అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రాన్ని 3డీలోనూ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించింది. భారతీయ చిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతి పంచే సినిమాల్లో ఇదొకటి కానుందని టీమ్ పేర్కొంది. 'అఖండ 2' బిగ్ రివీల్ పేరిట ఈమేరకు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ మూవీ డిసెంబరు 5న విడుదల కానున్న సంగతి తెలిసిందే. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన హిట్ మూవీ 'అఖండ'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. విలేకరుల సమావేశంలో బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "బాలకృష్ణ అభిమానులు, ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వాలన్న ఉద్దేశంతోనే సినిమాని 3డీ ఫార్మాట్లోనూ తీసుకొస్తున్నాం. ఈ చిత్రం.. భారతదేశ ఆత్మ, పరమాత్మ. ఈ సినిమా మన దేశ ధర్మం, ధైర్యం. ప్రపంచ దేశాల్లో మతం కనిపిస్తుంది, కానీ, ఈ దేశంలో మాత్రమే సనాతన ధర్మం కనిపిస్తుంది. దాని ఆధారంగా రూపొందిస్తున్న చిత్రమిది. ఈ సినిమాని దేశమంతా చూడాలనుకుంటున్నా. అందుకే కొన్ని రోజుల క్రితం ప్రచారాన్ని ముంబయినుంచి ప్రారంభించాం" అని తెలిపారు.

# త్వరలోనే.. మళ్లీ కలుద్దాం



మహేశ్ బాబు హీరోగా దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'వారణాసి'. టైటిల్ గ్లింప్స్ విడుదల వేడుక రామోజీ ఫిల్మ్ సిటీలో శనివారం రాత్రి జరిగిన సంగతి తెలిసిందే. ఆ ఈవెంట్‌కు సంబంధించి సోషల్ మీడియాలో మహేశ్ తాజాగా పోస్టు పెట్టారు. 'చాలా దూరంనుంచి వచ్చి, మా టీమ్‌పై ప్రేమ కురిపించిన నా అభిమానులు, మీడియా, ప్రతి ఒక్కరికీ థాంక్స్. అతి త్వరలోనే మరోసారి కలుద్దాం" అని ఫ్యాన్స్‌కు చెప్పారు. 'వారణాసి' వీడియోను షేర్ చేశారు. 'ముందు ఇంకా చాలా ఈవెంట్లు ఉంటాయి' అని మహేశ్ వేడుక ముందు రోజుకూడా చెప్పిన సంగతి తెలిసిందే.

**మహేశ్ అభిమానులకు రాజమౌళి కృతజ్ఞతలు**

ఈవెంట్‌పై రాజమౌళి కూడా పోస్టు పెట్టారు. వేడుకకు వచ్చిన వారందరికీ థాంక్స్ చెప్పారు. "వారణాసి' ఈవెంట్‌కు చాలా దూరంనుంచి వచ్చిన మహేశ్ ఫ్యాన్సుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. చలిలో 3కి.మీ.నడుస్తూ వేదికవద్దకు చేరుకున్నారు. గ్లింప్స్ ప్రదర్శన విషయంలో ముందుగా మావైపునుంచి సమస్యవున్నా మీ ఓపిక నశించలేదు. మీ అభిమాన హీరో ఎంత క్రమశిక్షణతో ఉంటారో మీరూ అలాగే ఉన్నారు. నిన్నటి వేడుకలో మాతో నిలిచిన తెలుగు సినిమా ప్రేక్షకులందరికీ బిగ్ థాంక్స్" అని రాజమౌళి పేర్కొన్నారు.

# కాంత ప్రాజెక్టుతో గర్వంగా ఫీలవుతున్నా



"కాంత" చిత్రానికి ప్రేక్షకులనుంచి దక్కుతున్న ఆదరణ ఆనందాన్నిస్తోంది" అన్నారు నటుడు, నిర్మాత రానా దగ్గుబాటి. ఇప్పుడాయన కీలక పాత్రధారిగా నటిస్తూ.. హీరో దుల్కర్ సల్మాన్‌తో కలిసి స్వయంగా నిర్మించిన చిత్రమే 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ తెరకెక్కించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సముద్రఖని కీలక పాత్ర పోషించారు. సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రానా మాట్లాడుతూ.. "భిన్న జానర్లు మిళితంగా వచ్చిన తొలి చిత్రమిది. ప్రేక్షకులనుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. మద్రాస్ నేపథ్యంలో జరిగే కథ కావడం.. ఎలాంటి అంచనాల్లేకుండా చూడటంవల్ల మద్రాస్ ఆడియన్స్ దీనికి ఇంకా ఎక్కువ కనెక్ట్ అయ్యారు. దుల్కర్ దీంట్లో తన కెరీర్లోనే అత్యుత్తమైన నటనను కనబరిచారు. మ్యూజిక్, విజువల్స్, సాంకేతిక విలువల గురించి మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. దుల్కర్‌తో కలిసి ఈ సినిమా చేసినందుకు గర్వంగా ఉంది" అన్నారు. "ఈ చిత్రానికి ఇంత గొప్ప ఆదరణను నేను ఊహించలేదు. ఈ సినిమా కోసం నేను ఆరు నెలలు చెన్నైలోనే ఉన్నాను. సావిత్రి, శ్రీదేవి చేసిన చాలా చిత్రాలు చూసి నా పాత్ర కోసం సిద్ధమయ్యాను" అంది నటి భాగ్యశ్రీ బోర్సే.

# డ్రాగన్‌లో-ఫాదర్ ఎమోషన్ హైలెట్?



ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా అప్ డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న సినిమాలో ఫాదర్ ఎమోషన్ మెయిన్ హైలైట్‌గా ఉండనుందంటూ కొత్త టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్ ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే ఫ్యామిలీ ఎపిసోడ్ సినిమా మొత్తానికే మెయిన్ హైలైట్ అని, ఆ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ సైతం సరికొత్త గెటప్‌లో కనిస్తారన్న చర్చ ఇండ్రస్ట్రీ ఇన్‌సైడ్ నడుస్తోంది. ఎలాగూ ఎన్టీఆర్ -ప్రశాంత్ నీల్ కలయికలో సినిమా అంటే యాక్షన్ అద్భుతంగా ఉంటుంది. ఇక ప్రస్తుతం కొత్త షెడ్యూల్ కోసం మేకర్స్ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ వేస్తున్నారు. కాగా 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడనీ చాలాకాలంగా వింటున్నాం. ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందన్న అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నారు.

# మళ్లీ.. దీపికపై ఫైర్




కల్కి-2, స్పిరిట్ సినిమాలనుంచి హీరోయిన్ దీపికా పదుకొణె తప్పుకుంది. పనిగంటల విషయంలో అభిప్రాయబేధాలొచ్చి ఆమె తప్పుకుంది. అదే విషయాన్ని దీపిక కూడా పరోక్షంగా ప్రస్తావిస్తూ.. 'నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి' అని దీపికా పదుకొణె తెలిపింది. తాజాగా మరోసారి దీపికా పనిగంటల అంశంపై మాట్లాడింది. 'అధికంగా పనిచేయడాన్ని మనమంతా కామన్‌గా మార్చేశాం. అధికంగా శ్రమించడమే నిబద్ధత అనుకుంటున్నాం. ఓ మనిషి 8 గంటలకుమించి పని చేయకూడదు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మంచి ఔట్‌పుట్ ఇవ్వగలం, అధికంగా పనిచేయడం వల్ల అనారోగ్యంపాలై ఎన్ని గంటలు అధికంగా పనిచేసినా ఉపయోగం ఉండదు. దీంతో, ప్రభాస్ అభిమానులు ఆమెపై ట్రోలింగ్ మొదలుపెట్టారు. అయితే ప్రస్తుతం షారుఖ్ ఖాన్‌తో దీపికా సినిమా చేస్తోంది. ఆ సినిమా కోసం రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తున్నావా ? అంటూ నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు.

# అది.. ఫేక్ అకౌంట్



తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితి రావు హైదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "ఓ వ్యక్తి వాట్సాప్‌లో నా పేరుతోపాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకుని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని కొందరు నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ మెసేజ్‌లు చేసింది నేను కాదు. ఫొటోషూట్‌లాంటి వాటి కోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నెంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. దయచేసి నా దృష్టికి తీసుకురండి' అని ఆదితి విజ్ఞప్తి చేశారు.

# ఆ వార్తలతో విసిగిపోయాను!



సీనియర్ హీరోయిన్ త్రిష -స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యంగ్ దర్శకుడు వశిష్ట కలయికలో వస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. అయితే, గత కొంతకాలంగా త్రిష పెళ్లిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరోవైపు 41 ఏళ్లు దాటిపోతున్నా త్రిష ఇంకా పెళ్లి చేసుకోకుండా సింగిల్‌గానే ఉంది. త్రిష, స్టార్ హీరో విజయ్‌తో రిలేషన్‌లో ఉందని గతంలో రూమర్స్ వచ్చాయి. పైగా విజయ్ పుట్టినరోజున విజయ్, త్రిష కుక్కపిల్ల (ఇజ్జి)ని ఎత్తుకొని ఆడిస్తూ ఉండగా, త్రిష.. విజయ్ పక్కనే కూర్చుని నవ్వుతూ కనిపించింది. ఆ ఫోటోతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందంటూ గట్టిగా ప్రచారం జరిగింది. తాజాగా త్రిష, ఈ వార్తలకు రియాక్ట్ అయినట్టు వార్తలు వస్తున్నాయి. సినిమా ఇండస్ట్రీలో నాకు చాలామంది స్నేహితులున్నారు. వారందరితో నాకు పెళ్లి అని రాసేవారు. ఇంకా రాస్తున్నారు కూడా. అలాంటి వార్తలవల్ల నాకు అసహ్యం వేస్తోంది. దయచేసి ఇలాంటి ఫేక్ వార్తలను వైరల్ చేయకండి' అంటూ త్రిష చెప్పుకొచ్చింది. ప్రస్తుతానికైతే, త్రిష సినిమాలపైనే ఫోకస్ పెట్టిందట.